# ఉద్యమ కెరటం

నిజం.. రక్షతి రక్షితః

తెలుగు దినపత్రిక

UDYAMA KERATAM TELUGU DAILY

www.udyamakeratam.com

21.2.2025 శుక్రవారం Friday | సంపుటి (Volume): 1 సంచిక (Issue) : 284 | పేజీలు : 9 Pages : 9 | వెల: 5 RNI: TELTEL12329

Published from : Asifabad, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad, Rangareddy



www.udyamakeratam.com

ఉద్యమ కెరటం

రిపోర్టర్లు కావలెను

ఉద్యమ కెరటం దిన పత్రిక లో పని చేయుటకు

జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల రిపోర్టర్లు కావలెను.

మీ ప్రాంతాలకు సంబంధించిన రాజకీయాలు, సామాజిక, ఇతర అంశాల పై లోతైన విశ్లేషణలు, రాయగల సామర్థ్యం కలిగి ఉండాలి.

ఆసక్తి గలవారు ఈ క్రింది నెంబర్, ఈ-మెయిల్‌కు తమ బయోడేటాను పంపగలరు.

సెల్: 9030717172

E-mail: udyamakeratamtelugudaily@gmail.com




## ఢిల్లీ సీఎంగా రేఖాగుప్తా ప్రమాణం

- ప్రమాణం చేయించిన ఎల్జీ వీకే సక్సేనా
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- ఎన్డీయే పక్షాన పలువురు సీఎంలు, డిప్యూటీ సీఎంలు హాజరు

2లో..

దేశ రాజధాని ఢిల్లీలో కొత్త ప్రభు త్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలా మైదానంలో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ముఖ్యమంత్రిగా రేఖాగుప్తాతో ప్రమాణం చేయించారు. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు హాజరయ్యారు.

# బీఆర్ఎస్ అండతోనే ఏపీ జల దోపిడీ

## కృష్ణా జలాల్లో 200 టీఎంసీలు చాలన్న ఘనులు

- శ్రీశైలం, సాగర్‌ను ఏపీకి అప్పగించి చోద్యం చూశారు
- నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేశారు
- బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంపై మండిపడ్డ ఉత్తమ్ కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20:** ఏపీ ప్రభుత్వం చేస్తున్న జలదోపిడీకి బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత భారాసదని విమర్శించారు. నీటి పారుదల రంగాన్ని పూర్తిగా నాశనం చేసిన ఘనత బీఆర్ఎస్ దేనని కమీషన్ల కక్కుర్తితో అధిక వడ్డీకి వేల కోట్లు అప్పులు మిగతా 2 లో





## సోనియా గాంధీ అస్వస్థత

### ఢిల్లీలోని గంగా రామ్ ఆసుపత్రికి తరలింపు

ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ సడెన్ గా అస్వస్థత పాలయ్యారు. ఈ కారణంగా ఆమెను హాస్పిటల్ లో అడ్మిట్ చేసినట్లు తెలుస్తోంది. ఢిల్లీలోని గంగారామ్ ఆసుపత్రిలో ఆమెను జాయిన్ చేశారు. అయితే ఇందుకు గల కారణం ఇంకా తెలియలేదు. అయితే ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగానే ఉందని...రేపు లేదా ఎల్లుండి డిశ్చార్జ్ అయ్యే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ప్రస్తుతం సోనియాగాంధీ వయసు 78. గత డిసెంబర్ లోనే ఆమె తన 78వ పుట్టిన రోజును జరుపుకున్నారు.




## హత్యా రాజకీయాలు కాంగ్రెస్‌కే అలవాటు

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మతి భ్రమించింది
- బీఆర్ఎస్ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదు
- మాజీ ఎమ్మెల్యే గండ్రా వెంకటరమణారెడ్డి స్పష్టం

03




## రాజలింగమూర్తి హత్య కేసుపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారిస్తాం

- దోషులను 24 గంటల్లోనే పట్టుకుంటాం
- దీని వెనుక బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావుల హస్తం
- హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్ : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

02

సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్యపై సీబీ సీఐడీతో విచారిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఈ హత్యపై పోలీసుల విచారణ జరుగుతోందని.. దోషులను 24 గంటల్లోనే పట్టుకుంటామని తెలిపారు. రాజలింగమూర్తి కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపిస్తామని చెప్పారు. రాజలింగమూర్తిని గండ్ర వెంకట రమణా రెడ్డి హత్య చేయించారని ఆరోపించారు. దీని వెనక కేసీఆర్, కేటీఆర్, హరీష్ ఉన్నారని ఆరోపించారు.

## గండ్ర వెంకటరమణారెడ్డే హత్య చేయించాడు

### రాజలింగమూర్తి భార్య ఆరోపణలు



02

## అన్ని కోణాల్లో దర్యాప్తు

- హత్య కేసులో ఇంకా ఎవరిని కస్టడీలోకి తీసుకోలేదు
- 'హత్య వెనుక ఎవరు ఉన్నా వదిలిపెట్టం
- భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు

02




## మొద్దు నిద్ర వీడండి

- కృష్ణా జలాల దోపిడీని అడ్డుకోండి
- చేతకాకపోతే చెప్పండి.. మేము చేస్తాం
- మాజీ మంత్రి హరీశ్‌రావు

03



## స్వర్ణగోపుర కుంభాభిషేకానికి సీఎంకు ఆహ్వానం

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం బంగారు విమాన గోపురం మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్ తో పాటు ఆలయ ఈవో, అర్చకులు, జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని కలిసి ఆహ్వాన పత్రికను అందించారు.

## విహారయాత్ర విషాదాంతం

- ఈత కోసం తుంగభద్ర నదిలో దిగిన డాక్టర్ మృతి



02

సరదాగా విహారయాత్రకు వెళ్లిన వైద్యుల బృందంలో విషాదం చోటుచేసుకుంది. తుంగభద్రలో దూకి ఈత కొట్టే క్రమంలో హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ అనన్యరావు (27) మృతిచెందారు. నదిలో నుంచి రెస్క్యూ టీమ్ తాజాగా ఆమె మృతదేహాన్ని బయటకు తీశారు. దీంతో, కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీటి పర్యంతమవుతున్నారు.



## కృష్ణాజలాలపై మొదటి ద్రోహి కేసీఆర్

- దక్షిణ తెలంగాణ ఎడారి కావడానికి కాంగ్రెస్ కారణం
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

03

## మహిళా డ్రగ్ పెడ్లర్ అరెస్ట్

- రూ.6 లక్షల విలువ చేసే 60 గ్రాముల డ్రగ్స్ స్వాధీనం
- మాదాపూర్ డీసీపీ వినీత్ వెల్లడి

02



ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



# ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారిస్తాం



**హైదరాబాద్, ఫిబ్రవరి 20:** సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్యపై సీబీ సీఐడీతో విచారిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఈ హత్యపై పోలీసుల విచారణ జరుగుతోందని.. దోషులను 24 గంటల్లోనే పట్టుకుంటామని తెలిపారు. రాజలింగమూర్తి కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ జరిపిస్తామని చెప్పారు. రాజలింగమూర్తిని గండ్ర వెంకట రమణా రెడ్డి హత్య చేయించారని ఆరోపించారు. దీని వెనక కేసీఆర్, కేటీఆర్, హరీష్ ఉన్నారని ఆరోపించారు. 'మీరు తెలంగాణలో ఎలా పుట్టారో అర్థం కావడం లేదని ఆక్రోశం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తోందని దుయ్యబట్టారు. హత్యా రాజకీయాలు తెలంగాణ సంస్కృతి కాదు. బీఆర్ఎస్ నేతలు హత్యా రాజకీయాలను మానుకోవాలని హితవు పలికారు. దోపిడీని ప్రశ్నిస్తే హత్య చేసే స్థాయికి దిగజారారని తెలిపారు. సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్యను ఖండిస్తున్నాను" అని అన్నారు. మేడిగడ్డ అక్రమాలపై రాజలింగమూర్తి కోర్టులో పోరాడుతున్నాడని తెలిపారు. నీళ్ల పోసుకుని పెట్రోల్ అని చెప్పి అమాయకులు చనిపోవడానికి హరీష్ కారణం అయ్యారని దుయ్యబట్టారు. దోపిడీ బయట పడుతుందని హత్యలు చేస్తారా అంటూ ఫైర్ అయ్యారు. అడ్వకేట్ వామన రావును హత్య చేసిన వాళ్ళకే కేసీఆర్ టికెట్ ఇచ్చారన్నారు. హరీష్ రావు మానవత్వం ఉన్న మనిషేనా అని ప్రశ్నించారు. రాజలింగమూర్తి హత్యను డైవర్ట్ చేసేందుకు హరీష్ రావు కృష్ణా నీళ్ల గురించి మాట్లాతున్నారన్నారు. "స్కాముల గురించి ప్రశ్నిస్తే చంపేస్తారా? 15 నెలల నుండి కేసీఆర్ ఈ ఎవరికైనా కనిపించాడా? కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిందని కేసీఆర్‌కు ఎలా తెలుసు? ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నా ప్రతిపక్ష నాయకుడిగా భట్టి ఒంటరి పోరాటం చేశారు" అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి: మాజీ కౌన్సిలర్ భర్త రాజలింగమూర్తి హత్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. హత్యకు కారకులను వెంటనే పట్టుకోవాలని పోలీసులను ఆదేశించామని తెలిపారు.



# నాంపల్లి కోర్టుకు రేవంత్ హాజరు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20:** నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డిపై నల్గొండ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో, బేగంబజార్ పీఎస్‌లో, మెదక్ జిల్లా కౌడిపల్లి పీఎస్ పరిధిలో మొత్తం మూడు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని టీపీసీసీ లీగల్‌సెల్ వైస్ ఛైర్మన్ తిరుపతి వర్మ తెలిపారు. తదుపరి విచారణను ప్రజాప్రతినిధుల కోర్టు మార్చి 23కి వాయిదా వేసింది.

# హైడ్రాను మరింత పటిష్టం చేయాలి

## భూ కబ్జాదారుల ఆటకట్టిస్తున్న హైడ్రా

## విలేకరుల సమావేశంలో శివారు ప్రాంత బాధితులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 20:** హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాను మరింత పటిష్టం చేయాలని పలువురు భూ కబ్జాదారుల బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కబ్జాదారుల నుంచి ఎదుర్కొంటున్న సమస్యలకు హైడ్రా పరిష్కారం చూపుతోందన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నగరం, శివారు ప్రాంతాలకు చెందిన బాధితులు నాగేశ్వరరావు, సాయికుమార్, చంద్రశేఖర్, తనూజ, శ్రీనాథ్, గాయత్రి, నవీన్ కుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా వంటి మంచి వ్యవస్థను ఏర్పాటు చేసిందని, కబ్జాదారుల బారి నుంచి తమను రక్షిస్తుందని చెప్పారు. కొంత మంది కబ్జాదారులు హైడ్రాపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా హైడ్రా ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందని చెప్పారు. పార్కులు, చెరువులు, ప్రభుత్వ స్థలాను కబ్జా చేస్తున్న వారిపై ఫిర్యాదు చేసిన బాధితులపై కక్షపూరిత కేసులు నమోదు చేస్తున్నారని, సీఎం స్పందించి బాధితులకు అండగా నిలవాలని కోరారు. ఈ మేరకు తమకు హైడ్రా చేసిన మేలును, కబ్జాదారులు వేధిస్తున్న వివరాలను పలువురు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దివ్యనగర్, కోహెడ, అమీన్‌పూర్, నాగిరెడ్డి చెరువు, ముత్తంగి, బడంగ్ పేట్ తదితర ప్రాంతాల్లో హైడ్రా వల్ల లబ్ధిపొందిన వారు పాల్గొన్నారు.

# మహిళా డ్రగ్ పెడ్లర్ అరెస్ట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20:** హైదరాబాద్‌లో సైబరాబాద్ పోలీసులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో అంతరాష్ట్ర మహిళ డ్రగ్ పెడ్లర్‌ను అరెస్ట్ చేశారు. బెంగళూర్‌కు చెందిన శతాబ్ది మన్నాను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితురాలి వద్ద రూ.6 లక్షల విలువ చేసే 60 గ్రాముల డ్రగ్స్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు ఆఫ్రికాకు చెందిన వారెన్ కొకరంగో పరారీ అయ్యాడు. మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. సైబరాబాద్ మియాపూర్ పోలీసుల దాడులు జరిపారని చెప్పారు. బెంగళూర్ నుంచి వచ్చిన మహిళ శతాబ్ది మన్న (24) వద్ద 60 గ్రాముల డ్రగ్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. డ్రగ్ సరఫరా చేస్తున్న ప్రధాన నిందితుడు ఆఫ్రికాకు చెందిన వారెన్ కొకరంగో పరారీలో ఉన్నారని అన్నారు. బెంగళూరులో గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన శతాబ్ది మన్నా పట్టుబడ్డారని చెప్పారు. అక్కడే ఆఫ్రికాకు చెందిన విద్యార్థి వారెన్ కొకరంగోతో పరిచయం ఏర్పడిందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో నిందితురాలు డ్రగ్స్ సరఫరా చేస్తుందని వెల్లడించారు. బెంగుళూరు నుంచి డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించామని అన్నారు. డ్రగ్ డెలివరీ చేసేందుకు హైదరాబాద్ నగరంలోని మియాపూర్‌కు వచ్చినట్లు గుర్తించామని చెప్పారు. నిందితురాలు వద్ద రూ.6 లక్షల విలువ చేసే 60 గ్రాముల ఓఆఓం డ్రగ్స్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు. డ్రగ్ పెడ్లర్స్‌పై గట్టి నిఘా పెట్టామని మాదాపూర్ డీసీపీ వినీత్ హెచ్చరించారు.



# బీఆర్ఎస్ అండతోనే ఏపీ జల దోపిడీ



మొదటి పేజీ తరువాయి

తెచ్చారని ఆరోపించారు. అప్పుల నుంచి బయటపడేందుకు తాము ప్రయత్నిస్తుంటే..బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎస్ఎల్ బీసీ టన్నెల్ ను పదేళ్లు పూర్తిగా పడుకోబెట్టారని ఆరోపించారు. లక్షా 85 వే లకోట్లు ఖర్చు చేసి ఎకరాకు నీళ్లివ్వలేదన్నారు ఉ త్తమ్. సగం పూర్తయిన ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదు.. విభజన చట్టం అమలు కోసం కేసీఆర్ ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణకే 500 టీఎంసీలు కావాలని వాదన ప్రారంభించామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే మహబూబ్‌నగర్ జిల్లా అద్భుతంగా ఉండేదన్నారు. భారాస ప్రభుత్వం వల్లే తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. జగన్‌తో స్నేహంగా ఉంటూ.. ఏపీ జలదోపిడీకి భారాస సహకరించిందన్నారు. జగన్ పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచుతున్నా, అక్రమంగా ముచ్చుమర్రి నిర్మిస్తున్నా కేసీఆర్ నోరెత్తలేదని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో నీళ్లు రాలేదు కానీ.. భారాస నేత జేబులు నిండాయి. కాళేశ్వరంపై రూ.లక్షా 30వేల కోట్లు ఖర్చు చేస్తే మేడిగడ్డ కూలిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు అప్పు తెలంగాణ ప్రజలు ఎన్నటికీ తీర్చలేనంత భారంగా మారింది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం కనీసం టెలిమెట్రీలు కూడా ఏర్పాటు చేయలేదు. కృష్ణా జలాలను జగన్ ప్రభుత్వం బేసిన్ అవతలకు తరలిస్తుంటే పట్టించు కోలేదు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు మన హక్కు అయితే 190 టీఎంసీల కంటే ఎక్కువగా ఎప్పుడూ వాడలేదు. కృష్ణా బేసిన్‌లో ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే మన వాటా పూర్తిగా వాడుకునేవాళ్లం. ఏదుల, దిండి ప్రాజెక్టులను కూడా పదేళ్లలో పూర్తి చేయలేదని ఉత్తమ్ విమర్శించారు. ఈక్రమంలోనే శ్రీశైలం ప్రాజెక్టును ఏపీకి అప్పగిస్తామని 2021-22లో బీఆర్ఎస్ ఒప్పుకుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. నాగార్జున సాగర్ శ్రీశైలం ప్రాజెక్టుల్ని బోర్డుకు అప్పగిస్తామని 2021లో బీఆర్ఎస్ ఒప్పుకుందన్నారు. 2023 నవంబర్ లో సాగర్ ను ఏపీ ఆక్రమించింది.. ఏపీ ఆక్రమణ తర్వాతే సాగర్ సీఆర్పీఎఫ్ ఆధీనంలోకి వెళ్లిందన్నారు. ఉమ్మడి ఏపీలో శ్రీశైలం నుంచి రోజు 4.2 టీఎంసీలు తీసుకెళ్లారని చెప్పారు ఉత్తమ్. రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ హయాంలో రోజూ 9.6 టీఎంసీలు దోచుకెళ్లారని ఆరోపించారు ఉత్తమ్. కృష్ణా నీళ్లను ఏపీకి దోచి పెట్టినందుకే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓడించారని విమర్శించారు. హరీశ్ రావు ఇరిగేషన్ మినిస్టర్ గా కాదు..అసలు దేనికి పనికి రాడన్నారు. తెలంగాణ ప్రజలు, రైతుల ప్రయోజనాలు కాపాడుతామని వ్యాఖ్యానించారు.ఏపీ నీళ్ల దోపిడికి పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు . జగన్ దోస్తీ కోసం రాయలసీమ లిఫ్ట్, పోతిరెడ్డిపాడు వదిలేశారని చెప్పారు. పదేళ్లలో శ్రీశైలం నుంచి ఔట్ సైడ్ బేసిన్ 1200 టీఎంసీలు తరలించారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు 550 టీఎంసీలు రావాల్సి ఉన్నా.. 298 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత కేసీఆర్ దేనని విమర్శించారు. కేసీఆర్ అసమర్థత,చేతగాని తనం వల్లే పాలమూరుకు నీటి కష్టాలు వచ్చాయన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కనీసం టెలిమెట్రీ పరికరాలు కూడా పెట్టలేదని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లు పాలమూరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని విమర్శించారు. మేడిగడ్డ కూలితే ఒక్క పిల్లరే కూలిందని వాదిస్తున్నారు. వాళ్లే కట్టారు..వాళ్లే దోచుకున్నారు..వాళ్లే కూలగొట్టారు. కాళేశ్వరం అప్పులు తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ భారమే. పాలమూరుకు వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నీళ్లివ్వలే. నీళ్ల కోసం కాదు బీఆర్ఎస్ నేతలు జేబులు నింపేందుకు కట్టారు. కృష్ణా నీళ్లలో ఏపీ దోపిడిని కేంద్రానికి వివరించాం.. కృష్ణా జలాల వాటా విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది. ఏపీ నీళ్ల దోపడిలో కేంద్రం జోక్యం చేసుకోవాలని ఉత్తమ్ అన్నారు.

# 'ఏ' రేటెడ్ కంటెంట్ ఉండొద్దు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** 'ఇండియాస్ గాట్ లాటెంట్' కార్యక్రమంలో రణ్‌వీర్ అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన క్రమంలో ఐటీ రూల్స్‌లోని కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను ఓటీటీలు, సామాజిక మాధ్యమాలు తప్పనిసరిగా పాటించాలని కేంద్రం హెచ్చరించింది. చిన్నారులకు 'ఎ' రేటెడ్ కంటెంట్ అందుబాటులో లేకుండా చూడాలని ఆదేశించింది. సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ గురువారం ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. 'ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియాలోని అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్‌లపై ఫిర్యాదులు అందాయి. ఐటీ రూల్స్‌లోని కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను సామాజిక మాధ్యమాలు, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు తప్పనిసరిగా పాటించాలి. ఈ నిబంధనలు ఉల్లంఘించే ఏ కంటెంట్‌ను ప్రసారం చేయకూడదు. వయస్సు ఆధారిత కంటెంట్ అందుబాటులో ఉండాలి. స్వీయ నియంత్రణ కలిగిన ఓటీటీలు నైతిక విలువలను పాటించాలని ఆ ప్రకటనలో పేర్కొంది. ఐజీఎల్‌లో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం పైన ప్రశ్నించడంతో ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అతడి వ్యాఖ్యలపై పలువురు పార్లమెంటు సభ్యులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. సమయ్ రైనా షోలో రణ్‌వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. దాంతో అతడిపై పలు రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వాటిపై ఇటీవల యూట్యూబర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు అన్నింటినీ క్లబ్ చేయాలని ఓ పిటిషన్‌లో పేర్కొన్నాడు. విచారణలో భాగంగా సుప్రీంకోర్టు అల్హాబాదియా వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే సామాజిక మాధ్యమాల్లో అశ్లీల కంటెంట్‌ను నియంత్రించడానికి ఏవైనా చర్యలు తీసుకొనే యోచనలో ఉన్నారా..? అని సుప్రీం కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాలని నోటీసులు సైతం జారీ చేసింది. ఈ క్రమంలో తాజా ఉత్తర్వులను కేంద్రం జారీచేసింది.



# గండ్ర వెంకటరమణారెడ్డే హత్య చేయించాడు

## రాజలింగమూర్తి భార్య ఆరోపణలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20:** జయశంకర్ భూపాలపల్లిలో సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్య తీవ్ర కలకలం రేపుతోంది. లింగమూర్తి హత్య ఘటనను తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ హత్యపై సీబీసీఐడీ ఎంక్వైరీ వేయాలని నిర్ణయించింది. మేడిగడ్డ అవినీతిపై పోరాడుతున్నందుకే లింగమూర్తిని హత్య చేసారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. మరోవైపు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఆయన అనుచరులే రాజలింగమూర్తిని చంపారని మృతుడి భార్య, కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే తన అనుచరుల ద్వారా నడిరోడ్డు మీద తన భర్తను హత్య చేయించారన్న రాజలింగమూర్తి భార్య సరళ ఆరోపించారు. అన్ని ఆపేస్తే పది లక్షల రూపాయలు ఇస్తామని గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారని తెలిపారు. మేడిగడ్డ కేసు గెలుస్తామని అక్కస్సుతో తన భర్తను దారుణంగా హత్య చేయించారని అన్నారు. కొత్త హరిబాబు రేణిగుంట్ల సంజీవ్ బుర్ర చంద్రయ్య, బుర్ర కొమురయ్య రేనిగుంట్ల కొమురయ్య మరికొంతమంది కలిసి హత్య చేశారని సరళ ఆరోపించారు. ఇప్పటికే భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు రాజలింగమూర్తి బంధువులు చేరుకున్నారు. కాగా... బైక్‌పై వెళ్తున్న రాజలింగమూర్తిని ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి హత్య చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై గతంలో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుపై లింగమూర్తి కేసు వేశారు. ఆ ఫిర్యాదుతో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుతో పాటు ఐదుగురిపై కేసు నమోదు అయ్యింది. దీంతో పాటు భూపాలపల్లిలో వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణంపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై రాజలింగమూర్తి కేసు వేశారు.

# అన్ని కోణాల్లో దర్యాప్తు : డీఎస్పీ

**భూపాలపల్లి, ఫిబ్రవరి 20 :** రాజలింగమూర్తి హత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. ఈ హత్య కేసులో ఇంకా ఎవరిని కస్టడీలోకి తీసుకోలేదని చెప్పారు. 'హత్య వెనుక ఎవరు ఉన్నా వదిలిపెట్టం. మృతుని భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేశాం. రాజలింగమూర్తితో హంతకులకు భూతగాదాలు ఉన్నాయి. హత్యకు ఇతర కారణాల కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విచారణ జరుపుతున్నాం'అని డీఎస్పీ వెల్లడించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి భారాస ప్రభుత్వమే కారణమంటూ కేసు వేసిన రాజలింగమూర్తి (47) హత్యకు గురయ్యారు. ఈ హత్యపై తెలంగాణ సీఎం కార్యాలయం (సీఎంవో) ఆరా తీసిన విషయం తెలిసిందే.

# విహారయాత్ర విషాదాంతం

## ఈత కోసం తుంగభద్ర నదిలో దిగిన డాక్టర్ మృతి



**హైదరాబాద్, ఫిబ్రవరి 20:** హైదరాబాద్‌కు చెందిన ఓ లేడీ డాక్టర్‌కు ఈతే ఆమె పాలిట మృత్యువుగా మారింది. కర్ణాటక రాష్ట్రంలోని హంపిలో ఈ ఘటన చోటుచేసుకుంది. హంపి వద్ద హైదరాబాద్‌కు చెందిన లేడీ డాక్టర్ మృతి తీవ్ర కలకలం రేపుతోంది. విహారయాత్రకు వెళ్లిన అనన్యరావు ఈత కోసం తుంగభద్ర నదిలో దూకారు. అయితే కాసేపటికే నీటి ప్రవాహంలో ఆమె కొట్టుకుపోయారు. రెండు రోజుల క్రితం స్నేహితులతో కలిసి ట్రిప్‌కు వెళ్లారు డాక్టర్ అనన్య రావు. హంపిలోని ఓ రిసార్ట్‌లో స్నేహితులతో కలిసి స్టే చేశారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటల తర్వాత తుంగభద్ర నదిని చూసేందుకు వెళ్లిన సమయంలో ఆ నదిలో ఈతకొట్టాలని వారు భావించారు. ఈ క్రమంలో డాక్టర్ అనన్య రావు 25 అడుగుల ఎత్తు నుంచి కిందకు దూకారు. కాసేపు స్విమ్మింగ్ చేశారు. అయితే కొద్దిసేపటికే మరోవైపు నుంచి అలలు రావడంతో నీటి ప్రవాహంలో డాక్టర్ కొట్టుకుపోయారు. ఈ విషయాన్ని గుర్తించిన స్నేహితులు ఆమెను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. తుంగభద్రలో అనన్యరావు దూకుతున్న దృశ్యాలను స్నేహితులు వీడియో తీశారు. రెండు నిమిషాల పాటు స్విమ్మింగ్ చేయగా.. ఆ సమయంలో వ్యతిరేక దిశలో అలలు రావడంతోనే లేడీ డాక్టర్ కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. స్థానికంగా ఉన్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు స్నేహితులు. వెంటనే వారు అక్కడకు చేరుకుని దాదాపు మూడు గంటల పాటు తుంగభద్ర నదిలో గాలింపు చర్యలు చేపట్టి ఎట్టకేలకు అనన్యరావు మృతదేహాన్ని బయటకు తీశారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ డాక్టర్ కుమార్తె అనన్యరావు. ఆమె కూడా డాక్టర్ చదవు పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో స్నేహితులతో కలిసి విహారయత్రకు వెళ్లిన అనన్యరావు ప్రాణాలు కోల్పోయింది. కుమార్తె మృతి సమాచారం తెలుసుకున్న అనన్యరావు తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
శుక్రవారం
21 ఫిబ్రవరి 2025


# మొద్దు నిద్ర వీడండి.. కృష్ణా జలాల దోపిడీని అడ్డుకోండి

- చేతకాకపోతే చెప్పండి.. మేము చేస్తాం
- బీఆర్ఎస్ పొలాలకు నీళ్లు పారిస్తే.. కాంగ్రెస్ నీళ్లు నములుతుంది : మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్, ఫిబ్రవరి 20 : కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రేవంత్ సర్కారుకి చేతకాకపోతే మేము వస్తాం.. ఢిల్లీకి పోదాం. ధర్నా చేద్దాం.. పదండి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర సాగు, తాగు నీటి ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. సోయి లేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో అర్థం అవుతోంది. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీళు నములుతున్నారు. బీఆర్ఎస్ తెలంగాణ భూములకు నీరు పారిస్తే కాంగ్రెస్ నీళ్లు నములుతోంది. సాగర్ కుడి కాల్వ నుంచి రోజూ పది వేల క్యూసెక్కులు మూడు నెలలుగా పోతున్నా పట్టించుకోవడం లేదు. తాత్కాలిక వాటా అయినా 512 టీఎంసీలకు మించి 657 టీఎంసీలు తీసుకుపోయింది. 25 రోజుల్లోనే 65 టీఎంసీల నీటిని తరలించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా? ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణకు పెనుశాపంగా మారింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నాగార్జున సాగర్ కేంద్ర బలగాల చేతిలో ఉన్నప్పటికీ కేంద్రం అనుమతి లేకుండా ఏపీ ఇష్టారీతిన నీటిని తరలించుకుపోతోంది. కేంద్రాన్ని అడిగే ధైర్యం లేదు, చంద్రబాబును అడిగే దమ్ము లేదు. ప్రతిపక్షాలను బాగా విమర్శిస్తారు కానీ, కేంద్రాన్ని అడిగే పరిస్థితి లేదు. శ్రీశైలం, సాగర్ నీటిని తరలించుకుపోతుంటే కనీసం స్పందించడం లేదు. 1015 టీఎంసీల నీరు కృష్ణాలో ఈ ఏడాది వచ్చింది. ఏపీకి కేవలం 9 టీఎంసీల హక్కు మాత్రం ఉంది. ఇవాళ కూడా ఏపీకి నీరు తరలిస్తూనే ఉన్నారు. 220 టీఎంసీలు మాత్రమే తెలంగాణ వాడుకుంది. ఇంకా 123 టీఎంసీలు రావాలి. తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది. ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్‌రావు సూచించారు. యాసంగి పంట కింద ఎన్ని ఎకరాలకు నీరు ఇస్తారో ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు ఏసుకున్నారు, సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా చాలా జిల్లాల తాగునీటి అవసరాలు ఉన్నాయి. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి ఏపీకి నీరు ఆపేలా చూడండి. కృష్ణా బోర్డు కార్యాలయం ముందు, దిల్లీలో ధర్నా చేద్దాం.. మేమూ వస్తాం. సాగర్ కుడి కాల్వ, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు నుంచి నీరు వెళ్లకుండా అడ్డుకోవాలి. నీటి తరలింపు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది కాబట్టే ఏపీ ఇష్టం వచ్చినట్లు నీటిని తరలించుకుపోతోంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు

# హత్యా రాజకీయాలు కాంగ్రెస్‌కే అలవాటు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మతి భ్రమించింది

## బీఆర్ఎస్ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదు : గండ్రా



**హైదరాబాద్, ఫిబ్రవరి 20:** హత్యా రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకే అలవాటు.. బీఆర్ఎస్ పార్టీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదు అని మాజీ ఎమ్మెల్యే గండ్రా వెంకటరమణారెడ్డి స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో గండ్రా వెంకటరమణారెడ్డి మీడియాతో మాట్లాడారు. భూపాలపల్లిలో రాజలింగ మూర్తి హత్యను బీఆర్ఎస్ మాజీ శాసన సభ్యుడిగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హత్య తర్వాత కాంగ్రెస్ పార్టీ వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతోందని అన్నారు. ఈ హత్యను బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, హరీశ్‌రావుకు ఆపాదించాలని కాంగ్రెస్ శతవిధాల ప్రయత్నించడం దుర్మార్గమని పేర్కొన్నారు. స్థానిక భూవివాదం నేపథ్యంలో ఈ హత్య జరిగిందని ఎఫ్ఐఆర్ కూడా నమోదైందని వివరించారు. కొందరి ఒత్తిడితో రాజలింగ మూర్తి భార్య నాపై ఆరోపణలు చేస్తున్నారని అని వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ హత్యపై సీబీఐ, సీఐడీ విచారణను కాంగ్రెస్ నేతలు కోరుతున్నామన్నారు. ఎలాంటి విచారణ చేసుకున్నా మాకు అభ్యంతరం లేదని తేల్చిచెప్పారు. మేడిగడ్డపై రాజలింగమూర్తి కోర్టులో కేసు వేశారని.. దాన్ని న్యాయపరంగా ఎదుర్కొంటున్నామని తెలిపారు. మృతుడిపై భూ వివాదాల ఆరోపణలు ఉన్నాయి.. రౌడీ షీట్ కూడా ఉందన్నారు. బీఆర్ఎస్‌పై, నాపై ఆరోపణలు చేయడం ద్వారా విచారణను ప్రభావితం చేయడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. హత్యలో అరెస్టయిన వ్యక్తుల పేర్లతో రాజలింగ మూర్తి పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డికి మతి భ్రమించిందని తెలిపారు. బట్ట గాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారని.. అని మాజీ ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. హత్యా రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకి అలవాటు.. బీఆర్ఎస్ హత్యారాజకీయాలను ప్రోత్సహించదు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంపై కూడా కోమటిరెడ్డి నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌ను హత్య చేశారని ఆరోపించారు. వేముల వీరేశం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. కోమటిరెడ్డి పూటకో మాట మాట్లాడతారు.. ఆయన నోటికి మొక్కాలి. పోలీసులు నిష్పాక్షిక విచారణ జరిపి దోషులకు కఠిన శిక్షలు పడేలా చేయాలని ఆయన కోరారు.

# కృష్ణాజలాలపై మొదటి ద్రోహి కేసీఆరే

- దక్షిణ తెలంగాణ ఎడారి కావడానికి కాంగ్రెస్ కారణం
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 20 :** కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిన మొదటి ద్రోహి కేసీఆరే అని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. దక్షిణ తెలంగాణ ఏడారి కావడానికి మొదటి కారణం కాంగ్రెస్ అయితే రెండో కారణం బీఆర్ఎస్ అని విమర్శించారు. చేపల పులుసు, బిర్యానీలు తిని తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. వాస్తవానికి తెలంగాణకు 575 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉండగా..కేసీఆర్ 299 టీఎంసీ లకే ఓకే చెప్పారని, ఈ విషయాన్ని తాను ఆధారాలతో సహా బయటపెట్టానని అన్నారు. దీనిపై ఇప్పటి వరకు కేసీఆర్ సమాధానం చెప్పలేదని అన్నారు. ఎస్ఎల్బీసీ ప్రారంభం కాకపోవడానికి కారకులెవరని బండి సంజయ్ ప్రశ్నించారు. కృష్ణా జలాల విషయంలో మొదట గళమెత్తిందే బీజేపీ అని, అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయించినా కేసీఆర్ అబద్దాలు చెప్పారని అన్నారు. నల్లగొండ, ఖమ్మం, పాలమూరు జిల్లాలకు అన్యాయం జరుగుతుంటే కాంగ్రెస్ నాయకులు కండ్లు మూసుకొని కూర్చున్నారని మండిపడ్డారు. ఈ రెండు పార్టీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్యాండిడే ట్లు కరువయ్యారని, ఇక పార్టీ ఎక్కడుంటుందని బండి సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎ స్ చీకటి మిత్రులని అన్నారు. ఢిల్లీకి వెళ్లి కాంప్ర మైజ్ అయ్యారనని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు అనుకూలంగా ఉండేందుకే అభ్య ర్థులను నిలబెట్టకుండా కేసీఆర్ లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో అన్నిరంగాల అభివృద్ధికి కేందప్రభుత్వం నిధులు ఇస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. రైతులను అన్నివిధాలా కేంద్రం ఆదుకుంటుందని అన్నారు. ఆరు గ్యారెంటీలను తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ స్కీంల్లో ఎన్ని అమలు చేస్తున్నారో దమ్ము ఉంటే చర్చకు సిద్ధమా అని బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. వాళ(గురువారం) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, గ్రాంట్లపై తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సిద్ధమా అని ఛాలెంజ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీపై రేవంత్‌రెడ్డి తన స్థాయిని మరచి పోయి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ చిల్లర మాటలు ఇక ఆపు అని హెచ్చరించారు. రేవంత్ మాటలను ప్రజలు మెచ్చడం లేదని అన్నారు. రేవంత్ తన వైఖరి మార్చుకోవాలని బండి సంజయ్ సూచించారు.

# జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

## మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సాయం

## ప్రెస్ అకాడమీ గవర్నింగ్ బాడీ సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 20 :** వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించడం, వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కింద మరణించిన వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని ప్రెస్ అకాడమి నిర్ణయించింది. తెలంగాణ మీడియా అకాడమీ తొలి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం గురువారం హైదరాబాద్ నాంపల్లిలోనిమీడియా అకాడమీ భవనంలో ఛైర్మన్ కె. శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగింది. వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించడం, వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కింద మరణించిన వర్కింగ్ జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే ప్రభుత్వ సహకారంతో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'న్యూస్‌పేపర్స్ ఆర్కైవ్స్'ను కొనసాగించాలని పాలక మండలి ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి కె. ధర్మయ్య, ఐ అండ్ పిఆర్ శాఖ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, డాక్టర్ సతీష్ కుమార్ తల్లాడి, డాక్టర్ యాదగిరి కంభంపాటి, హైదరాబాద్‌లోని దూర దర్శన్ కేంద్రం ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ పి.వి. సత్యనారాయణ, ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రామ్స్ హెడ్ ఎస్. రమేష్ సుంకసారి, తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు ఈ సమావేశానికి హాజరయ్యారు. హైదరాబాద్‌లోని చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలోని జర్నలిజం విభాగాధిపతి బి.వి. కృష్ణాజీ రావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

# యూనివర్సిటీలపై కేంద్రం కుట్రలు

## కలసి పోరాడుదామని భట్టి పిలుపు

**తిరువనంతపురం, ఫిబ్రవరి 20 :** యూనివర్శిటీలపై కేంద్రం కుట్రలపై కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.. కేరళ తిరువనంతపురంలోని జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో పాల్గొన్న ఆయన.. విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేరని మండిపడ్డారు. రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాలన్నారు. విద్యా, ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాల నిర్ణయాలను కేంద్రం గౌరవించాలన్నారు. రాష్ట్రాలు పరిపాలన విభాగాలే కాదు..దేశ పురోగతికి జీవనాడులని భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రం యూనివర్శిటీల్లో రాష్ట్రాల పాత్రను తొలగించాలని చూస్తోంది. నియామకాల నుంచి అడ్మిషన్ల వరకు రాష్ట్రాలకు హక్కు లేకుండా చేసే కుట్ర చేస్తోంది. ప్రజలకు వ్యవస్థలకు సరిపోయే విద్యాసంస్థలను రాష్ట్రాలే నిర్మించుకుంటాయి. ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి పోలిక ఉండదు. సొంత నిర్ణయాలు లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రం అందించలేదు. రాష్ట్రాలు ఒక ఉమ్మడి లక్ష్యంతో ఐక్యమైనపుడు కేంద్రం తప్పక వినాలి. ఒక రాష్ట్ర విద్యార్థుల నాడి ఆ రాష్ట్రానికి తెలుస్తుంది అని భట్టి అన్నారు.






# అన్నివర్గాలను మోసం చేసిన రేవంత్: కిషన్ రెడ్డి



**యాదాద్రి, ఫిబ్రవరి 20:** రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నిలదీశారు. గురువారం యాదాద్రిలో కిషన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. అన్నివర్గాలను రేవంత్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు నాటకాలాడుతున్నాయని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3 స్థానాల్లోనూ బీజేపీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్నివర్గాల్లోనూ వ్యతిరేకత ఉందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# ఎస్సీ వర్గీకరణలో మోడీ, రేవంత్ పాత్ర లేదు

## సుప్రీం తీర్పుతోనే దళితులకు బాసట

## ఎమ్మెల్సీ కవిత వెల్లడి



**హైదరాబాద్,ఫిబ్రవరి 20 :** సుప్రీంకోర్టు తీర్పు వల్లే ఎస్సీ వర్గీకరణకు బాటలు పడ్డాయని, ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత నివాసంలో దళితబంధు సాధన సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర ఏమీ లేదు. షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికను బయటపెట్టి.. వెంటనే వర్గీకరణ చేయాలి. దళితుల మధ్య పంచాయితీ పెట్టవద్దు? ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ ఉండాలి. ఎస్సీ వర్గీకరణ పేరు చెప్పి సీఎం రేవంత్ రెడ్డి మరో మోసం చేశారు. వర్గీకరణకు, ఉద్యోగాల కల్పనకు ముఖ్యమంత్రి లింక్ పెడుతున్నారు. వర్గీకరణ వంకతో జాబ్ క్యాలెండర్ అమలును నిలిపివేయవద్దు. కోర్టు తీర్పు వచ్చి 6 నెలలు గడిచినా ఆలూలేదు చూలు లేదన్నట్లుగా ఉందని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలు చెబితే నమ్మరని ఢిల్లీ నుంచి ప్రియాంగా గాంధీని తీసుకొచ్చి హామీ ఇప్పించారు. దళిత కుటుంబాలకు రూ. 10 లక్షలకు బదులు 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు. ముఖ్యమంత్రికి ప్రభుత్వాన్ని నడపడం చేతకావడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి కుదేలు చేశారు. ఇప్పటికే కేసీఆర్ మంజూరు చేసిన దళిత బంధు నిధులను విడుదల చేయాలి. ధైర్యం ఉంటే 18 వేల దళిత కుటుంబాలకు దళిత బంధు డబ్బులను డిమాండ్ చేయాలి. బ్జడెట్ ప్రవేశపెట్టే ముందే ఈ డబ్బులు విడుదల చేయాలి. ఎస్సీలకు బ్జడెట్‌లో 33 వేల కోట్లు కేటాయించి? కేవలం 9800 కోట్లే ఖర్చు చేశారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డిది మనసున్న ప్రభుత్వం కాదు.. మానవత్వం కూడా లేదు. రేవంత్ రెడ్డి ఆలోచన చిన్నది.. చూపు పెద్దవాళ్లపైనే ఉంది. అందుకే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి పూలదండ కూడా వేయలేదు. అంబేద్కర్‌ను, ఆయన వారసులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారు. అంబేద్కర్ జయంతిలోపు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కేబినెట్ మొత్తం వెళ్లి పూలదండలు వేయాలి. లేదంటే ప్రభుత్వం మూసివేసిన గేట్లను బద్దలుకొట్టి మేమే అంబేద్కర్‌ను గౌరవించుకుంటాం. అంబేద్కర్‌ని గౌరవించని ముఖ్యమంత్రి మన ఆకలిని అర్థం చేసుకుంటారా..? అని కవిత ప్రశ్నించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కు

## అందుకే అభ్యర్థులను పోటీలో పెట్టలేదు: శ్రీధర్ బాబు



**హైదరాబాద్, ఫిబ్రవరి 20:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థినిలబెట్టకుండా ప్రత్యక్షంగా, పరోక్షంగా బిజేపీకి మద్దతు ఇస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్.. తాము బీఆర్ఎస్ తో ఎలా నడుస్తామన్నారు. బీజేపి, బీఆర్ఎస్ లు కలిసి నడుస్తున్నాయని చెప్పారు. పట్టభద్రుల ఎన్నికలలో ఖచ్చితంగా విజయం సాధిస్తామన్నారు.. బీఆర్ఎస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమీ కాదన్నారు మంత్రి శ్రీధర్ బాబు. కాంగ్రెస్ గ్రాఫ్ ఎక్కడా పడిపోలేదు... ఐదేండ్లు తమ ప్రభుత్వానికి ఢోకాలేదన్నారు. పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ చేసిన అవినీతిని పకడ్బందీగా బయటికి తీస్తున్నామని చెప్పారు. వామన్ రావు దంపతుల హత్యకేసు సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోందన్నారు.హత్య రాజకీయాలను క్షమించేది లేదని.. భూపాలపల్లి హత్య విషయంలో ప్రభుత్వం సీరియస్ గా ఉందన్నారు. ఖచ్చితంగా తప్పు చేసినవారికి శిక్ష పడుతుందన్నారు. నరేందర్ రెడ్డిపై బీజేపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు శ్రీధర్ బాబు. నరేందర్ రెడ్డి ఎన్నిక కాదు ఇది....కాంగ్రెస్ పార్టీ ఎన్నిక అని అన్నారు. 317 జీవో బీఆర్ఎస్ తీసుకొస్తే బీజేపి మద్దతు తెలిపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 317 జీవో ద్వారా అన్యాయం జరిగిన వారికి వెసులుబాటు కల్పించామన్నారు. 317 జీవో గురించి మాట్లాడే హక్కు బండి సంజయ్ కి లేదన్నారు.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



# ఢిల్లీ సీఎంగా రేఖాగుప్తా ప్రమాణం



- ప్రమాణం చేయించిన ఎల్జీ వీకే సక్సేనా
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- ఎన్డీయే పక్షాన పలువురు సీఎంలు, డిప్యూటీ సీఎంలు హాజరు
- ప్రత్యేక ఆకర్షణగా చంద్రబాబు, పవన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 :** దేశ రాజధాని దిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. 27 ఏళ్ల తర్వాత దిల్లీలో అధికారాన్ని దక్కించుకున్న బీజేపీ.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తోపాటు కేంద్రమంత్రులు, ఎన్డీయే కీలక నేతలు, 20 రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు పాల్గొన్నారు. మరోవైపు సినీ, పారిశ్రామిక రంగాల పలువురు ప్రముఖులు సైతం విచ్చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు, నేతలు సంబరాల్లో మునిగితేలుతున్నారు. ఉదయం ఇంటినుంచి బయల్దేరిన రేఖాగుప్తా.. హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఆమె రామ్‌లీలా మైదానానికి చేరుకొని, అందరినీ పలకరించారు. ఈ కార్యక్రమానికి సాధువులు, పలువురు ప్రముఖులు హాజరుకావడంతో భారీ భద్రత ఏర్పాటుచేశారు. 25,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. రేఖా గుప్తాతో పాటు భాజపా ఎమ్మెల్యేలు పర్వేశ్ వర్మ, ఆశీశ్ సూద్, మజీందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కొత్త సీఎంకు జడ్ కేటగిరీ సెక్యూరిటీని కేటాయించనున్నారు. హరియాణాలోని జులానాలో 1974 జులై 19న జన్మించిన రేఖా గుప్తా.. దిల్లీ యూనివర్సిటీ పరిధిలోని దౌలత్‌రామ్ కళాశాలలో బీకాం చదివారు. ఆ సమయంలోనే ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించారు. 1995-96లో దిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘం కార్యదర్శిగా పనిచేశారు. 1996-97లో అధ్యక్షురాలిగా సేవలందించారు. మేరఠ్‌లోని చౌధరీ చరణ్‌సింగ్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం పట్టా పుచ్చుకొని కొంతకాలం న్యాయవాదిగా పనిచేశారు. 1998లో మనీశ్‌గుప్తాను వివాహం చేసుకున్నారు. 2007లో ఉత్తర పీతంపుర మున్సిపల్ కౌన్సిలర్‌గా విజయం సాధించారు. అనంతరం దక్షిణ దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆరెస్సెస్‌తో ఆమెకు సన్నిహిత సంబంధాలున్నాయి. సంఘ్ మహిళా సంబంధిత కార్యక్రమాల్లో ఆమె చురుకుగా పాల్గొనేవారు. ప్రస్తుతం భాజపా మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. భాజపా నుంచి సుష్మాస్వరాజ్, ఉమాభారతి, వసుంధర రాజే, ఆనందీబెన్ పటేల్‌ల తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 5వ మహిళగా, దేశంలో విభిన్న పార్టీల నుంచి సీఎం పదవిని చేపట్టిన 18వ అతివగా రేఖాగుప్తా నిలిచారు.



## సౌర విద్యుత్ పెరిగితేనే సమస్యకు పరిష్కారం!

మార్చి రాకముందే రాష్ట్రంలో ఎండలు దంచికొడ్తున్నాయి. ఇటు గృహవినియోగంతో పాటు వ్యవసాయం, పరిశ్రమలకు విద్యుత్ వినియోగం క్రమంగా పెరుగుతున్నది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ ఎండాకాలం క రెంట్ వినియోగం పెరగగలదని అంచనాలు ఉన్నాయి. అయితే డిమాండ్‌కు తగ్గట్లుగా ఉత్పత్తి సామర్థ్యం ఇంకా పెరగలేదు. రెండు రాష్ట్రాల్లోనూ పవర్ ప్రాజెక్టులు అందుబాటులోకి రావాల్సి ఉంది. పిఎం సూర్య ఘర్ యోజనకింద ఇప్పుడిప్పుడే ప్రతి ఒక్కరూ సౌర విద్యుత్ కోసం దరఖాస్తులు చేస్తున్నారు. ప్రభుత్వాలు కూడా పెద్ద ఎత్తున సౌర విద్యుత్ ప్రోత్సహిస్తే పెట్టుబడి తగ్గడంతో పాటు, ఉత్పత్తి పెరిగి, గ్రామాలకు రక్షగా ఉంటుంది. అయితే ఈ పథకంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన రావాల్సి ఉంది. అలాగే పెద్దపెద్ద కమ్యూనిటీలు సౌర విద్యుత్ ఫలకాలు వాడకాన్ని తప్పనిసరి చేయాల్సి ఉంది. అలాగే ఉచిత విద్యుత్ కారణంగా వ్యవసాయ విద్యుత్ డిమాండ్ కూడా పెరుగుతోంది. వ్యవసాయ విద్యుత్‌పై అజమాయిషీ, ఆడిట్ లేకపోవడంతో అక్కడ ఎంత ఖర్చు చేస్తున్నారన్న దానికి సమాధానం లేదు. ఎపిలో స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగం అంచనా వేయాలన్న ప్రయత్నాలపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో ఇప్పుడు స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన వెనక్కి పోయింది. ఇకపోతే వ్యవసాయ విద్యుత్ ఇతర రంగాలకు వినియోగి స్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎవరికి ఎంత పొలం ఉంది..ఏయే పంటలు పండిస్తున్నారన్న ఆడిట్ కూడా జరగడం లేదు. పంటలకు అనుగుణంగా విద్యుత్ వాడకం ఎంత జరిగిందన్న దానికి లెక్కలు లేవు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే సమస్య ఉంది. ఇకపోతే ఇప్పటికే వరుసగా కోతలు అవస్థలు పెడుతున్నాయి. అప్రకటిత కరెంట్ కోతలు చికాకు కలిగిస్తున్నాయి. తెలంగాణలో అప్రకటిత కోతలు నడుస్తున్నాయి. ఎప్పుడు సడన్‌గా కరెంట్ పోతుందో తెలియడం లేదు. కరెంట్ వినియోగంలో ముందున్న తెలంగాణ రాష్ట్రం.. ఉత్పత్తిలో మాత్రం వెనుకబడిపోయింది. దీంతో బయట ఎక్కువ రేటు పెట్టి కరెంట్ కొనాల్సిన పరిస్థితి నెలకొంది. గత పదేండ్లలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తిందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిరోజు సగటున 300 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం పడుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది115 మిలియన్ యూనిట్లు మాత్రమేనని తెలుస్తోంది. మిగిలిన 185 మిలియన్ యూనిట్లు అంటే 60 శాతానికి పైగా ఇతర రాష్ట్రాలు, పవర్ ఎక్ఛ్సేంజ్‌ల నుంచి కొనాల్సి వస్తున్నది. విద్యుత్ డిమాండ్ పెద్దగా లేని సమయాల్లో యూనిట్‌కు రూ.2.50 రేటుతో కరెంట్ దొరుకుతున్నప్పటికీ.. డిమాండ్ పీక్స్‌కు చేరే మార్చి, ఏప్రిల్, మే నెలల్లో యూనిట్‌కు రూ.10 నుంచి రూ.20 దాకా పెట్టి కొనాల్సి వస్తున్నది. దీని వల్ల ఈ మూడు నెలల కాలంలో మన విద్యుత్ పంపిణీ సంస్థలపై, తద్వారా రాష్ట్రంపై రూ.3వేల కోట్లకుపైగా అదనపు భారం పడనుంది. గతేడాది మార్చి 8న అత్యధికంగా 15,623 మెగావాట్ల డిమాండ్?నమోదు కాగా, ఈసారి ఫిబ్రవరి10వ తేదీనే 15,998 మెగావాట్ల డిమాండ్ తో గత రికార్డులన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. ఈసారి యాసంగి సాగు విపరీతంగా పెరగడంతో మార్చి, ఏప్రిల్, మే నెలల్లో డిమాండ్ 17వేల మెగావాట్లకు చేరుకుంటుందని విద్యుత్ శాఖ అంచనా వేస్తున్నది. కొద్ది రోజులుగా రాష్ట్రంలో 300 మిలియన్‌యూనిట్ల దాకా వినియోగం జరుగుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది కేవలం 115 మిలియన్ యూనిట్లు మాత్రమే. తెలంగాణ జెన్‌కో విద్యుత్‌కేంద్రాల నుంచి 82ఎంయూలు, సింగరేణి నుంచి 27ఎంయూలు, హైడల్ ద్వారా8 ఎంయూలకు అటు ఇటుగా ఉత్పత్తి జరుగుతున్నది. దీంతో సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ సహా వివిధ పవర్ ఎక్ఛ్సేంజీల నుంచి సుమారు 185 ఎంయూల దాకా కొనాల్సి వస్తున్నది. తెలంగాణ ఏర్పడే నాటికి జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 5,405 మెగావాట్లు ఉండగా, ప్రస్తుతం 7,285 మెగావాట్లకు చేరింది. అంటే గడిచిన పదేండ్లలో జెన్‌కో సామర్థ్యం కేవలం 1,880 మెగావాట్లు మాత్రమే పెరిగింది. తెలంగాణ వచ్చాక 1,080 మెగావాట్ల కెపాసిటీతో భద్రాద్రి థర్మల్ ప్లాంట్, 4వేల మెగావాట్ల సామర్థ్యంతో యాదాద్రి పవర్ ఎ÷-లాంట్ల నిర్మాణాన్ని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టింది. వీటిలో ప్రస్తుతం భద్రాద్రిలోని1,080 మెగావాట్ల థర్మల్ ప్లాంట్?తో పాటు యాదాద్రిలోని 5 యూనిట్లలో 800 మెగావాట్ల ఒక యూనిట్ మాత్రమే పూర్తయింది. దీంతో కొత్తగా కేవలం1,880 మెగావాట్ల పవర్ అందుబాటు లోకి వచ్చింది.ప్రస్తుతం జెన్‌కో సామర్థ్యం 7,285 మెగావాట్లు కాగా.. డిమాండ్ మాత్రం 15వేల మెగావాట్లను దాటుతుండడంతో బయట కొనుగోలు చేయక తప్పడం లేదు. గత డిసెంబర్, జనవరి నెలల్లో ఒక్కో యూనిట్‌కు సరాసరి రూ.2.69 నుంచి రూ.2.89 మధ్య పవర్ ఎక్ఛ్సేంజీల నుంచి టీజీ ట్రాన్స్‌కో కరెంట్ కొనుగోలు చేసింది. ఇలా డిమాండ్ పెద్దగా లేనప్పుడు యూనిట్‌కు సగటున రూ.2.50కు దొరికే కరెంట్.. డిమాండ్ ఎక్కువగా ఉండే రాబోయే మూడు నెలల్లో యూనిట్ రేటు రూ.10 నుంచి రూ.20 దాకా చేరవచ్చని ట్రాన్స్‌కో అధికారులు అంటున్నారు. ప్రస్తుతం ఇండియన్ ఎనర్జీ ఎక్ఛ్సేంజ్ ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లో అమ్ముతున్న కరెంట్‌లో 90 శాతానికి పైగా తెలంగాణే కొంటున్నది. ఎండాకాలం మొదలై మిగతా రాష్ట్రాలు కూడా పోటీ పడితే పవర్‌ఎక్ఛ్సేంజీలో ధరలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఆయా నెలల్లో విద్యుత్ కొనుగోళ్లపై ఏకంగా ప్రతినెలా రూ.వెయ్యి కోట్ల చొప్పున రూ.3వేల కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు చెప్తున్నారు. ఈ క్రమంలో సౌర విదయుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తితో గ్రీన్ ఎనర్జీకి అవకాశాలు ఉన్నాయి. ఇటీవల ఎపి సిఎం చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీపై ఫోకస్ పెట్టారు. దీనిని పెంచుకోగలిగితే విద్యుత్ రంగం స్వయం సమృద్ధి సాధించగలదు.




## స్కూల్‌లో క్షుద్రపూజల కలకలం

- హెడ్‌మాస్టర్ గది ముందు పసుపు.. కుంకుమ నిమ్మకాయలు
- ఆందోళనకు గురైన విద్యార్థులు.. పోలీసులకు ఫిర్యాదు


**కరీంనగర్, ఫిబ్రవరి 20:** కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ జిల్లా పరిషత్ పాఠశాలకు ఎప్పటిలాగే విద్యార్థినీ, విద్యార్థులు ఉదయాన్నే యథావిధిగా వచ్చారు. ఒక్కసారి స్కూల్ ఆవరణలోకి అడుగుపెట్టేసరికి హెడ్ మాస్టర్ గది ముందు పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో పూజలు చేసి, ముగ్గు వేసిన దృశ్యం ఆ విద్యార్థుల్ని ఆందోళనకు గురిచేసింది. పక్కనే చెల్లాచెదురుగా పడి ఉన్న నిమ్మకాయలతో ఏం జరిగి ఉంటుందన్న విషయం ఆ పసి హృదయాలకు అర్థం కాలేదు. వెంటనే వారి గురువుల వద్దకు విషయాన్ని తీసుకెళ్లారు. అప్పుడప్పుడే బడికి చేరుకుంటున్న టీచర్లూ ఆ క్షుద్రపూజల ముగ్గులు చూసి అవాక్కయ్యారు. అసలు ఎవరు చేసుంటారు ఈ పని అన్నది ఇప్పుడు దుర్శేడ్ జెడ్పీ హైస్కూల్‌లో చర్చనీయాంశంగా మారింది. పిల్లలను ఎవరైనా టార్గెట్ చేసుకుని ఏవైనా క్షుద్ర ప్రయోగాలు చేసుంటారా లేక, బళ్లో గురువులంటే పడనివారి పనయ్యుంటుందా లేక, మధ్యాహ్నం మాత్రమే బిజీగా ఉంటూ రాత్రంతా కామ్‌గా ఉంటుందని ఈ బడిని తమ క్షుద్రపూజల కోసం ఎంచుకుని ఉంటారా.. ఇలా పలురకాల అనుమానాలకు ఆస్కారమిచ్చింది. స్కూల్ హెడ్మాస్టర్ స్థానిక కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఆ పని ఎవరు చేసి ఉంటారనే కోణంలో ఇప్పుడు విచారణ చేపట్టారు. కానీ, రేపట్నుంచీ పిల్లల్ని బడికి పంపాలంటే తల్లిదండ్రుల్లోనూ ఒకింత తెలియని ఆందోళనకు గురవుతన్నారు.



## లోక్‌పాల్ ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ ఇచ్చిన ఉత్తర్వులపై గురువారం సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ ఉత్తర్వులు న్యాయవ్యవస్థను భంగపరిచేవిధంగా ఉన్నాయని పేర్కొంది. కేంద్రానికి, లోక్‌పాల్ కార్యాలయానికి, ఫిర్యాదుదారునికి నోటీసులిచ్చింది. ఃూష్ట్రంలోని అదనపు జిల్లా జడ్జిని, అదే హైకోర్టు జడ్జిని ఒక ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుపై దాఖలైన ఫిర్యాదును ఆ కంపెనీకి అనుకూలంగా మార్చేలా ప్రభావితం చేశారని హైకోర్టు సిట్టింగ్ అదనపు జడ్జిపై రెండు ఫిర్యాదులు దాఖలయ్యాయి. ఈ ఫిర్యాదులపై హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పేరున్న హైకోర్టు జడ్జి బార్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుగా ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ రెండు ఫిర్యాదులలో రిజిస్ట్రీలో నమోదైన వివరాలు, సంబంధిత మెటీరియల్‌ను పరిశీలన కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పంపాలని లోక్‌పాల్ ఉత్తర్వులు జారీ చేసింది.

## కాళేశ్వరం కమిషన్ విచారణ గడువు 2 నెలలు పొడిగింపు



**హైదరాబాద్, ఫిబ్రవరి 20:** కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న విచారణ కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై జరుగుతున్న విచారణ గడువును తెలంగాణ ప్రభుత్వం పొడిగించింది. జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ గడువును మరో 2 నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 30వ తేదీ వరకు కమిషన్ గడువు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది మార్చిలో ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేయగా ఏప్రిల్ నుంచి విచారణ పక్రియ ప్రారంభించింది. ఇప్పటికే నీటిపారుదల శాఖ ఈఎన్సీలు, మాజీ ఈఎన్సీలతో పాటు చీఫ్ ఇంజనీర్లు, ఎస్ఈలకు క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించిన కమిషన్.. ఇక నీటిపారుదల శాఖ కార్యదర్శులుగా, ఇతర హోదాల్లో పనిచేసిన ప్రస్తుత, మాజీ ఐఏఎస్‌లను విచారించి బ్యారేజీల నిర్మాణంలో కీలక నిర్ణయాలు ఎవరు తీసుకున్నారన్న అంశంపై సాక్ష్యాలను సేకరించేందుకు సన్నద్ధమైంది.

## సికింద్రాబాద్ నుంచి కాగజ్‌నగర్ వెళ్లే రైలు రద్దు

### ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20:** సికింద్రాబాద్ నుంచి పలు ప్రాంతాలకు వెళ్లే పలు రైళ్లు రద్దు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భాగ్యనగర్ (సికింద్రాబాద్ నుంచి కాగజ్‌నగర్), దానాపూర్ (సికింద్రాబాద్ నుంచి బిహార్) ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు మరో రెండు రైళ్లు రద్దయ్యాయి. అయితే రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు టికెట్ రద్దు చేసుకునేందుకు ఆశాఖ అధికారులు అవకాశం కల్పించారు. కాని రిజర్వేషన్ కౌంటర్ ఎక్కడ ఉందో తెలియక ప్రయాణికులు సికింద్రాబాద్ కేంద్రియ రిజర్వేషన్ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ కౌంటర్‌లో పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగి స్పందిస్తూ, రైళ్లు రద్దు చేశామని ఆ విషయాన్ని అనౌన్స్‌మెంట్ చేశామన్నారు. ఆపై రిజర్వేషన్ టికెట్ల రద్దుకు ప్రత్యేక కౌంటర్ సైతం ఏర్పాటు చేశామన్నారు. అయితే కొందరే స్పందించారని తెలిపారు. ఈ రైళ్లు రద్దుకు గల కారణాలు ఏమిటి? అనే వివరాలు తమకు తెలియదని ప్రయాణికులు చెప్పారు.

## ఏసీబీకి చిక్కిన సహకార శాఖ మేనేజర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20:** అవినీతి నిరోధక శాఖ వలకు ఎస్సీ సహకార అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ బి.ఆనంద్ కుమార్ చిక్కారు. గుత్తేదారుకు బిల్లు చెల్లించేందుకు ఆనంద్‌కుమార్ రూ.1.33లక్షలు డిమాండ్ చేశారు. వివిధ నిర్మాణ పనులు చేసినందుకు గుత్తేదారుకు రూ.33,32,350లు మంజూరయ్యాయి. అయితే, బిల్లు చెల్లించడానికి ఆనంద్ కుమార్ 1.33 లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో గుత్తేదారు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. లక్ష లంచం ఇస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఆనంద్ కుమార్‌ను అరెస్టు చేసి ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపర్చగా.. రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు.

## కరెంట్‌షాక్‌తో ముగ్గురి మృతి

**నిజామాబాద్, ఫిబ్రవరి 20:** జిల్లాలోని బోధన్ మండలం పెగడపల్లి గ్రామ శివారులో కరెంట్ షాక్‌తో ముగ్గురు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. పందుల వేటకు వెళ్లగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెంది ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతులు రెంజల్ మండలం సాటాపూర్ గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఓర్సు గంగారం, బాలమణి, కిషన్ గా గుర్తించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షిత రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
www.udyamakeratam.com
శుక్రవారం
21 ఫిబ్రవరి 2025


## ఉద్యోగాలు, పదోన్నతులు కల్పించిన ఘనత
# కాంగ్రెస్ ప్రభుత్వానిదే



### ఆత్రం సుగుణ

**ఉద్యమ కెరటం,జన్నారం:** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ అన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన కరీంనగర్–మెదక్–ఆదిలాబాద్–నిజామాబాద్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి ప్రచార సభలో మంత్రి సీతక్కతో కలిసి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏడాదిలోనే 54 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు ఉపాధ్యాయులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేస్తూ ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలిసి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ , పార్టీ ఎమ్మెల్సీఅభ్యర్థి నరేందర్ రెడ్డి,రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి,నిర్మల్ గ్రంథాలయ చైర్మన్ అంజుమన్,మండల అధ్యక్షుడు ముజాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభం



**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** మండలంలోని ముంజంపల్లి గ్రామంలో గురువారం బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ఆ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కుమ్మరి తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టాన ఆదేశానుసారం జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం ఆధ్వర్యంలో మండలంలోని పట్టబద్రులను కలుస్తూ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటును వేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పట్టబద్రులకు వివరించడం జరిగిందని తెలిపారు. ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపించాల్సిందిగా వారికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జాడి డిగంబర్, కుకుడ మాజీ సర్పంచ్ వాసివుల్లా ఖాన్, సులుగుపల్లి మాజీ ఉప సర్పంచ్ సీడం సంతోష్, కొల కిష్టయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## తాండూర్ నర్సరీ సందర్శన

**ఉద్యమ కెరటం, తాండూర్:** తాండూర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహిస్తున్న నర్సరీని తాండూర్ ఎంపీడీవో పి శ్రీనివాస్ గురువారం సందర్శించారు. మొక్కలను సంరక్షించి, వాటికి ప్రతిరోజు నీరు అందించేలా చూడాలని, అలాగే గ్రామ పంచాయతీ పరిధిలో 100శాతం ఇంటి పన్ను వసూలు అయ్యేలా చూడాలని పంచాయతీ కార్యదర్శికి ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్‌భగీరథ ఏఈ, పంచాయతీ కార్యదర్శి దివాకర్ తదితరులు ఉన్నారు.

## వృత్తి శిక్షణ కోర్సులను మహిళలు
# వినియోగించుకోవాలి

సింగరేణి సేవాసమితి అధ్యక్షురాలు ఉమారాణి శ్రీనివాస్



**ఉద్యమ కెరటం, తాండూర్:** సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే వృత్తి శిక్షణ కోర్సులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు ఉమారాణి శ్రీనివాస్ అన్నారు. గురువారం మాదారం టౌన్‌షిప్‌లో సేవాసమితి కార్యాలయ ఆవరణలో బ్యూటీషియన్, కుట్టుమిషన్, ఎంబ్రాయిడింగ్, యోగా తదితర కోర్సులను ఆమె ప్రారంభించారు. ఆమె మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు తీరిక సమయాల్లో వచ్చి ప్రతిరోజు ఒక గంట సేపు కోర్సులపై ప్రత్యేక ఆసక్తితో నేర్చుకోవాలన్నారు. ఈ రోజుల్లో డబ్బుకు అధిక ప్రాధాన్యత చూపించాలని, ఎందుకంటే కుటుంబ పోషణలో భాగంగా ఆర్థిక భారం ఎక్కువగా ఉన్నా నేపథ్యంలో భర్తకు సహాయంగా ఇంట్లో స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా చేదోడు వాడుగా ఉండడానికి ఈ కోర్సులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాదారం టౌన్‌షిప్‌లోని మహిళలు, శిక్షకులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి బైక్ ర్యాలీ



**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** మండలంలోని పట్టభద్రులు సామల రాజన్న, రంగు సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ పట్టణంలో నిర్వహించే కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆత్మీయ సమ్మేళనం సభకు గురువారం బైక్ ర్యాలీతో బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని 260 మంది ప్రతి ఒక్కరిని కలిసి కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటును వేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరంఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విఠల్ అధ్యక్షతన పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనం పట్టభద్రులను బైక్ ర్యాలీ ద్వారా వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సల్మాన్ ఖాన్, సుంకరి షణ్ముఖ చారి, గుమ్ముల శ్రీనివాస్,దుర్గం రవి, జంగిటి మల్లేష్, కుమ్మరి పోషం, బొల్లబోయిన శేఖర్,ఎల్కారి రమేష్, మండల పట్టపద్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో మాట్లాడండి

- ఎమ్మెల్యేను కోరిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు



**ఉద్యమ కెరటం, నిర్మల్ టౌన్ :** ఎస్సీ వర్గీకరణలో మాలలకు జరిగిన అన్యాయంపై అసెంబ్లీలో మాట్లాడాలని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డిని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కోరారు. గురువారం ఎమ్మెల్యే నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కోప్పుల రమేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లులో 2011 జనాభా లెక్కల ప్రకారం వర్గీకరణ చేయడాన్ని మాల, మాల ఉపకులాలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం వెంటనే ప్రస్తుత ఎంపరికల్ డేటా తీసి, దాని ప్రకారం సుప్రీం కోర్టు చెప్పిన విధంగా ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా కన్వీనర్ బత్తుల రంజిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్గీకరణ బిల్లును వెనక్కి తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీని బొంద పెడతామని హెచ్చరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ మాల సంఘం నాయకులు బెర దేవన్న, ముల్కల రాజేశ్వర్, పాశం రాఘవేందర్, మేదరి స్వామి, సింగరి అశోక్, నిర్మల్ జిల్లా కన్వీనర్ కుంటోళ్ళ వెంకట స్వామి, కో కన్వీనర్లు బొడ్డు లక్ష్మణ్, ఆకుల రమేష్, పులి అశోక్, పురుషోత్తం, దేవాల మధు, మధస్తు భుమేశ్, శ్రీనివాస్, సాయన్న, నర్సన్న, రాజలింగం, సంపత్, రాజు, వినోద్, నవీన్, సుధీర్ పాల్గొన్నారు.

## జేసీబీ, ఐదు ట్రాక్టర్లు సీజ్



**ఉద్యమ కెరటం, తాండూర్:** తాండూర్ మండలం రేచిని గ్రామంలోని చెరువులో అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న జేసీబీ, 5 ట్రాక్టర్లను గురువారం సీజ్ చేసి, ఠాణాకు తరలించినట్టు గిర్ధవర్ ఎండీ ఎజాజుద్దీన్ తెలిపారు. తాండూర్ తహసిల్దార్ ఆదేశాల మేరకు గ్రామానికి వెళ్లి పరిశీలించగా, ప్రభుత్వ చెరువులోని మట్టిని జేసీబీ ద్వారా తీసి ట్రాక్టర్లతో తరలిస్తుండగా సీజ్ చేశామన్నారు. ప్రభుత్వ చెరువులో అక్రమంగా ఎవరైనా మట్టిని తరలిస్తే ఉపేక్షించబోమన్నారు. ఆర్ఐ వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## బాల్య వివాహ ముక్త్ భారత్‌పై అవగాహన



**ఉద్యమ కెరటం, నేరడిగొండ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో గురువారం బాల్య వివాహ ముక్త్ భారత్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోక్సో చట్టంపై కోఆర్డినేటర్ సతీష్ అవగాహన కల్పించారు. పిల్లలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను వినియోగించుకోవాలని, వారి హక్కులకు ఎటువంటి భంగం కలిగినా 1098కు కాల్ చేసి వివరించాలన్నారు. ప్రధానమంత్రి పిలుపుమేరకు భారతదేశాన్ని బాల్య వివాహ ముక్తభారత్‌గా మార్చాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల మాట్లాడుతూ చిన్నపిల్లల పెళ్లిళ్ల వల్ల జరిగే అనర్థాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీయూ ఎన్‌ఐసీ వినోద్, సోషల్ వర్కర్ రవికాంత్, అంగన్‌వాడీ టీచర్స్, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన డీపీవో

**ఉద్యమ కెరటం, నర్సాపూర్(జీ):** నర్సాపూర్(జీ) మండలంలోని తురాటి గ్రామ అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మల్ డీపీవో శ్రీనివాస్ సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన భోజనంతోపాటు చిన్న పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించే విధంగా చొరవ తీసుకోవాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతి రెడ్డి, గ్రామా కార్యదర్శి రాజు, అంగన్‌వాడీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
www.udyamakeratam.com





# పలుగు పారా పట్టిన కలెక్టర్

## భూగర్భ జలాలు భవిష్యత్తు తరాలకు అందించాలని పిలుపు

**ఉద్యమ కెరటం, కొత్తగూడెం, ఫిబ్రవరి 20:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ గురువారం ఉదయం టేకులపల్లి మండలంలోని సులానగర్, చింతలంక, కోయగూడెం, చంద్రు తండా, కొత్త తండా గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో కలిసి పలుగు పారా పట్టి పారం పాండు పనుల్లో పాల్గొన్నారు. స్వయంగా మట్టిని తట్టలోకి ఎత్తి దానిని మోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకి భూగర్భ జలాలు ఉండాలంటే ప్రతి రైతు వ్యవసాయ భూములలో పారం పాండు నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఉపాధి కూలీల సాధకబాధకలు తెలుసుకున్నారు. పలు గ్రామాలలో విద్యుత్ సమస్య, పోడు భూముల్లో విద్యుత్ సమస్యల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్రస్తుతం రైతులకు మిర్చి వాణిజ్య పంటలే కాకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే మునగ సాగు, వెదురు సాగుపై అవగాహన కల్పించారు. పలు గ్రామాలలో మునగ సాగు క్షేత్రాన్ని పరిశీలించారు. మునగ సాగుపై అధిక లాభం సాధించవచ్చని సూచించారు. కలెక్టర్‌తోపాటు డీఎల్‌పీఓ రమణ, మిషన్ భగీరథ డీఈ పద్మావతి, విద్యుత్ శాఖ డీఈ రంగస్వామి, ఎంపీడీవో రవీందర్ రావు, ఎంపీ ఓ గణేష్ గాంధీ, ఏపీవో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఏఈ బుజ్జి కన్నయ్య, ఆయా పంచాయతీల కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# నేటి నుంచి పత్తి కొనుగోళ్లు షురూ

**ఉద్యమ కెరటం, తాండూర్:** బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని రేపల్లెవాడ గ్రామ సమీపంలోని రెండు జిన్నింగ్ మిల్లులలో శుక్రవారం నుంచి సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రారంభిస్తారని బెల్లంపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ సిద్ధం భాస్కర్ ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. సీసీఐ వారు నాణ్యత ప్రమాణాలకు లోబడి పత్తి కొనుగోలు చేస్తారన్నారు. నూతనంగా టీఆర్ లు కొత్తవి చేయబడవని, రైతులు సోదరులు ఈ విషయం గమనించాలన్నారు. తమ పత్తిని అమ్ముకోవాల్సిందిగా కోరారు, రైతు తప్పకుండా రావాలని వేలిముద్ర ద్వారా పత్తి కొనుగోలు చేస్తారన్నారు.

# మక్తల్ ఎమ్మెల్యేపై సీఎంకు ఫిర్యాదు

**ఉద్యమ కెరటం, మహబూబ్‌నగర్ :** మక్తల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిపై ఆ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిరగబడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అవినీతి చేశాడంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మక్తల్ కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగంగా లేఖ రాశారు. ఎన్నికలకు ముందు డబ్బులు లేవని అప్పులు తీసుకున్న వాకిటి శ్రీహరి ఇప్పుడు తన ఇంటి పక్కనున్న మరో ఇల్లును కోటి 50 లక్షలు పెట్టి ఎలా కొన్నాడు? అని ప్రశ్నించారు. అలాగే లహరి కన్వేషన్ పక్కన 100 గజాల స్థలం, హైదరాబాద్‌లో 5 ప్లాట్లు, భూత్పూర్ దగ్గర 10 ఎకరాల భూమి, కుటుంబసభ్యులు తిరగడానికి 5 కార్లు ఎలా వచ్చాయి? అని నిలదీశారు. వైన్ షాపులో పని చేసే నాగరాజు అనే వ్యక్తి వాకిటి శ్రీహరి గెలిచాక కోట్ల రూపాయలకు ఎలా పడగెత్తినాడు? వాకిటి శ్రీహరి అనుచరులు కల్లు మామ్లు చేసుకునే గౌడ కులస్తులతో మామూళ్లు ఎందుకు వసూలు చేస్తున్నారు? వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇస్తే మక్తల్ మొత్తం నాశనం అవుద్ది అంటూ సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీలోని పలువురు పెద్దలకు మక్తల్ కాంగ్రెస్ కార్యకర్తలు లేఖలు రాశారు. ప్రస్తుతం ఈ లేఖ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరి ఈ లేఖపై రేవంత్ రెడ్డి ఎలా స్పందిస్తాడో వేచి చూడాల్సిందే.

# ఫుట్‌పాత్ ఆక్రమణల కూల్చివేత

**ఉద్యమ కెరటం, కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని 131 కుత్బుల్లాపూర్ డివిజన్ చింతల్ నుండి పద్మనగర్ రింగ్ రోడ్ మీదిగా సుచిత్ర వైపునకు వెళ్లే ప్రధాన దారికి ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ ఆక్రమణలను కూల్చేశారు. గురువారం టౌన్ ప్లానింగ్ అధికారులు సురేందర్ రెడ్డి, రమేష్ నేతృత్వంలో కూల్చివేతలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా కాలనీలకు అంతర్గతంగా వెళ్లే రహదారులను పూర్తిగా ఆయా దుకాణ సముదాయాలు, వ్యాపారస్తులు రోడ్డుపై ఫుట్ పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. దీంతో ఉదయం, సాయంత్రం సమయంలో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. దీనికి తోడు స్కూల్ బస్సులు ఇతర పెద్ద వాహనాలు ఈ దారుల గుండా రావాలంటే గగనంగా మారింది. కాలనీలవాసులు, వాహనదారుల ఫిర్యాదుల మేరకు అధికారులు జేసీబీలు, ఇతర యంత్రాలతో ఫుట్ పాత్ ఆక్రమణలు పూర్తిగా తొలగించారు. చింతల్ బస్ స్టాప్ నుండి ఎల్లమ్మ గుడి టెంపుల్ వరకు ఈ ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించగా మిగిలిన ప్రాంతంలో త్వరలో తొలగించేందుకు తగు చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు.

# విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవండి





- మంచి మార్కులు సాధించండి
- సమస్య ఉంటే నేరుగా చెప్పండి
- జిల్లా బాలల సంరక్షణ అధికారి బూర్ల మహేష్

**ఉద్యమ కెరటం, వాంకిడి:** పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలని, మంచి మార్కులు సాధించాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి బూర్ల మహేష్ ఆకాంక్షించారు. గురువారం వాంకిడి మండల కేంద్రంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. భోజనాన్ని పరిశీలించి, భోజనం గురించి పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం 10వ తరగతి పిల్లలతో మాట్లాడారు. ఎలాంటి సమస్య ఉన్నా 1098కు కాల్ చేసి చెప్పవచ్చని సూచించారు. అధైర్యపడవద్దని, సమస్యను దృష్టికి తీసుకొస్తే, పరిష్కరిస్తామన్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున క్రమశిక్షణతో చదువుకొని ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి మంచి మార్కులు సంపాదించాలని, అందుకు ప్రణాళికాబద్ధంగా ప్రతిరోజు సాధన చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రోజు పిల్లలకు వేడి భోజనాన్ని అందించి, ఆరోగ్యంగా ఉండేలా చూడాలని, నిరంతర పర్యవేక్షణ ఉండాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నారాయణమూర్తి, కౌన్సిలర్ చంద్రశేఖర్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ బాల ప్రవీణ్, కేస్ వర్కర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





# సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటుకు చర్యలు

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఉద్యమ కెరటం, వాంకిడి :** విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చేపట్టిన సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటుకు జిల్లాలో తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని వాంకిడి మండలం ఇందాని గ్రామంలో సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటు కొరకు ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, వాంకిడి మండల తహసిల్దార్ రియాజ్ అలీలతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (సమీకృత గురుకుల పాఠశాల) ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో సమీకృత గురుకుల పాఠశాలకు అనువైన స్థలాన్ని గుర్తించడం కోసం పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్‌కు ఏర్పాటు చేయండి

**ఉద్యమ కెరటం, నిర్మల్ టౌన్ :** రంజాన్ మాసంలో ముస్లింలకు ప్రార్థనలు చేసేందు ఇబ్బందులు తలెత్తకుండా నిర్మల్ జిల్లాలో ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు జిల్లా గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జున్ అలీ, కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఖబరస్తాన్‌లో చెత్తాచెదారం తొలగింపు (విద్యుత్ దీపాలు) ఏర్పాటు, ఈద్గా వద్ద మురుగు కాలువల శుభ్రత, బ్లీచింగ్ పౌడర్ చల్లటం, తాగునీటికి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. నెల రోజులు నిర్మల్ జిల్లా మసీదుల అన్ని ఏర్పాటు చేయాలని, ఇఫ్తార్ సమయంలో కార్మికులకు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. మసీదుల వద్ద చెత్త బుట్టలను సమకూర్చాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ యూనిట్ నాయకులు అజ్హర్ హుస్సేన్, జూనెద్, మెమన్, మతిన్, ఖిజర్ పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలతో భూసర్వే

**ఉద్యమ కెరటం, నర్సాపూర్(జీ):** మండల కేంద్రానికి చెందిన ముష్కం సత్యమ్మ 686 సర్వే నంబర్ లో ఏడు గుంటల భూమి తనదంటూ గతంలో హైకోర్టులో పిటిషన్ వేశారు. గురువారం జిల్లా పంచాయతీ అధికారి పోతకోటి శ్రీనివాస్, తహసిల్దార్ సోమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 686 సర్వే నెంబరు భూమి కొలతలు చేపట్టి హద్దులను నిర్ణయించారు. ఈ సందర్భంగా డీపీవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. జాయింట్ సర్వే చేయడంతో అనుమతులు లేకుండా డాగ్ బంగ్లా ప్రభుత్వ భూమిలోఇంటి నిర్మాణాలు బయటపడ్డాయని తెలిపారు. వాటి వివరాలు కూడా సమగ్ర సర్వే చేపట్టి ప్రభుత్వ భూములను కాపాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవోలు శ్రీనివాస్ గౌడ్, తిరుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వీణ, కైలాస్, సర్వేయర్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పలు నర్సరీలను పరిశీలన

**ఉద్యమ కెరటం, నర్సాపూర్(జీ):** మండల కేంద్రంలో టెంబుర్ని, తురాటి గ్రామాల్లోని నర్సరీలను జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డీఎల్పీవో రమేష్ వేర్వేరుగా పరిశీలించారు. వేసవికాలంలో చేపట్టాల్సిన మొక్కల పరిరక్షణ గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతిరెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY







# బంగ్లాపై భారత్ ఘన విజయం

## శుభ్‌మన్ గిల్ సెంచరీ.. ఐదు వికెట్లతో చెలరేగిన షమీ

**దుబాయ్ :** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ శుభారంభం చేసింది. దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లా 49.4 ఓవర్లలో 228 పరుగులకు ఆలౌటైంది. అనంతరం లక్ష్య ఛేదనలో భారత్ 46.3 ఓవర్లలో నాలుగు వికెట్లను కోల్పోయి 231 పరుగులు చేసి విజయం సాధించింది. భారత ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (101లి) సెంచరీ బాదాడు. కెరీర్‌లో ఇది 8వ శతకం కాగా.. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో తొలి సెంచరీ కావడం విశేషం.

### రోహిత్ దూకుడు..

ఇంగ్లండ్‌పై సెంచరీ సాధించి దూకుడు మీదున్న కెప్టెన్ రోహిత్ శర్మ (41) అదే ఆటతీరును ఇక్కడా ప్రదర్శించాడు. తొలి వికెట్‌కు మరో ఓపెనర్ గిల్‌తో కలిసి 10 ఓవర్లలోపే 69 పరుగులు జోడించాడు. రోహిత్ ఔటైన తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన విరాట్ (22) కాస్త ఆచితూచి ఆడాడు. షాట్లు కొట్టకుండా సింగిల్స్‌కు పరిమితమయ్యాడు. స్పిన్నర్ రిషద్ బౌలింగ్‌లోనే కోహ్లి వికెట్ ఇచ్చేశాడు. శ్రేయస్ అయ్యర్ (15) కాసేపు చూడచక్కని ఆటతీరు ప్రదర్శించాడు. అయితే, ఎక్కువ సమయం క్రీజ్‌లో ఉండలేదు. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో ఐదో స్థానంలో ఆకట్టుకున్న అక్షర్ పటేల్ (8) ఈసారి తేలిపోయాడు. మరోవైపు వికెట్లు పడుతున్నా సరే ఏకాగ్రతను కోల్పోకుండా శుభ్‌మన్ గిల్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కేఎల్ రాహుల్ (40)తో కలిసి జట్టును గెలిపించాడు. ఈ క్రమంలో కేఎల్‌కు అదృష్టం కూడా కలిసొచ్చింది. చేతిలో పడిన క్యాచ్‌ను బంగ్లా ఫీల్డర్ చేజార్చాడు. స్పిన్నర్లు ప్రభావం చూపించడంతో భారత బ్యాటర్లు ఆచితూచి ఆడి పరుగులు రాబట్టారు. కేఎల్ - గిల్ ఐదో వికెట్‌కు 87 పరుగులు జోడించి జట్టును గెలిపించారు.

### ఆ క్యాచ్ మిస్ చేయకపోతే..

బంగ్లాదేశ్ 35/5 స్కోరుతో ఉన్నప్పుడు అక్షర్ పటేల్ బౌలింగ్‌లో జకేర్ అలీ (68) ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో కెప్టెన్ రోహిత్ వదిలేశాడు. అక్షర్ పటేల్ హ్యాట్రిక్ కూడా మిస్ అయిపోయింది. అక్కడ్నుంచే బంగ్లా ఇన్నింగ్స్ ముందుకు సాగింది. జకేర్‌తో కలిసి సెంచరీ హీరో తౌహిద్ హృదోయ్ (100) ఇన్నింగ్స్‌ను నడిపించాడు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 154 పరుగులు జోడించారు. జకేర్ ఔటైనా సరే తౌహిద్ మాత్రం చివరి వికెట్‌గా వెనుదిరిగి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించాడు. ఒకవేళ జకేర్ ఇచ్చిన క్యాచ్‌ను అందుకొని ఉంటే భారత్ ఎదుట ఆమాత్రం లక్ష్యం కూడా ఉండేది కాదు. టీమ్‌ఇండియా కూడా ఇంత కష్టపడాల్సిన అవసరం లేకుండా పోయేది. అయితే, భారత సీనియర్ పేసర్ షమీ (5/53) మరోసారి ఐసీసీ టోర్నీలో సత్తా చాటాడు. ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. అతడితోపాటు హర్షిత్ 3, అక్షర్ పటేల్ 2 వికెట్లు తీశారు.

## షమీ ఖాతాలో ప్రపంచ రికార్డు




ఐసీసీ ట్రోఫీలంటే చాలు చెలరేగిపోయే భారత సీనియర్ పేసర్ మహ్మద్ షమీ మరో ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. బంగ్లాదేశ్ పై ఐదు వికెట్ల ప్రదర్శన చేసిన షమీ.. ప్రపంచ రికార్డును సాధించాడు. అత్యంత వేగంగా 200 వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. అయితే, ఇదంతా బంతులపరంగానే. ఇప్పటి వరకు ఈ స్థానంలో ఆసీస్ స్టార్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఉన్నాడు. స్టార్క్ 5,240 బంతుల్లో 200 మార్క్‌ను అందుకోగా.. షమీ 5,126 బంతుల్లోనే 200 వికెట్లు తీయడం విశేషం. ఇక మ్యాచులపరంగా స్టార్క్ (102 వన్డేల్లో) ముందుండగా.. షమీ (104) రెండో స్థానంలో ఉన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ తరపున రెండో అత్యుత్తమ గణాంకాలను నమోదు చేసిన బౌలర్‌గా షమీ నిలిచాడు. బంగ్లాపై 5/53 గణాంకాలను నమోదు చేశాడు. అతడికంటే ముందు రవీంద్ర జడేజా (2013లో) విండీస్‌పై 5/36 గణాంకాలను సాధించాడు. వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ ఈవెంట్లలో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గానూ షమీ నిలిచాడు. ఇప్పటి వరకు 60 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. జహీర్ ఖాన్ (59), జవగళ్ శ్రీనాథ్ (47), రవీంద్ర జడేజా (43) తర్వాత స్థానాల్లో ఉన్నారు.

## రోహిత్ క్యాచ్ మిస్.. అక్షర్ హ్యాట్రిక్ మిస్

భారత కెప్టెన్ రోహిత్ శర్మ మైదానంలోనే తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. ఇదేదో సహచర క్రికెటర్ మీద అనుకుంటే పొరపాటే. తాను చేసిన పొరపాటుకు పశ్చాత్తాపపడ్డాడు. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో తన చేతిలో పడిన క్యాచ్ నేలపాలైంది. దీంతో గ్రౌండ్‌ను బాదేస్తూ.. తన అసంతృప్తిని రోహిత్ వెల్లడించాడు. అదే సమయంలో బౌలర్ అక్షర్‌కు సారీ కూడా చెప్పేశాడు. ఇదేదో సాధారణ క్యాచ్ అయి ఉంటే ఎవరూ పెద్దగా పట్టించుకొనేవారు కాదు. కానీ, ఛాంపియన్స్ ట్రోఫీలో హ్యాట్రిక్ సాధించే సువర్ణావకాశం కోల్పోయేలా చేసిన క్యాచ్. అసలింతకీ ఏం జరిగిందంటే? ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా తొలి మ్యాచ్‌ను టీమ్‌ఇండియా బంగ్లాదేశ్‌తో ఆడుతోంది. బంగ్లా ఇన్నింగ్స్‌లో 9వ ఓవర్‌ను భారత స్పిన్నర్ అక్షర్ పటేల్ వేశాడు. రెండో బంతికే ఓపెనర్ తంజిద్ (25)ను ఔట్ చేశాడు. ఆ తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన సీనియర్ బ్యాటర్ ముష్ఫికర్ (0)ను కూడా పెవిలియన్‌కు చేర్చాడు. ఈ రెండు క్యాచ్‌లను వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ పట్టాడు. ఇద్దరు బ్యాటర్లు ఔటైనాక బ్యాటింగ్‌కు దిగిన జకేర్ అలీ కూడా స్లిప్‌లో దొరికిపోయేవాడే. అక్కడే కాచుకున్న ఉన్న రోహిత్ శర్మ బంతిని అందుకొన్నట్లే కనిపించాడు. కానీ, చివరి క్షణంలో బంతి చేతి నుంచి జారిపోయింది. దీంతో అక్షర్ పటేల్ హ్యాట్రిక్ కూడా మిస్ అయిపోయింది. దీనికి సంజాయిషీగా అక్షర్‌కు రోహిత్ క్షమాపణలు చెబుతూ సైగలు చేశాడు.

## అప్పటికే సంబరాలు చేసుకోవడం మొదలుపెట్టా : అక్షర్ పటేల్



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో హ్యాట్రిక్ తీయడమంటే చాలా స్పెషల్. అలాంటి అవకాశం కాస్త చేజారితే ఆ బాధ వర్ణనాతీతం. అదీనూ సులువైన క్యాచ్‌ను వదిలేస్తే... సరిగ్గా బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లోనూ అదే జరిగింది. స్లిప్‌లో సులువైన క్యాచ్‌ను కెప్టెన్ రోహిత్ శర్మ వదిలేశాడు. మరి, అటువైపు బౌలింగ్‌లో ఉన్నది అక్షర్ పటేల్. మరి అతడి రియాక్షన్ ఏంటనేది బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ ముగిశాక వెల్లడించాడు. అప్పటికే తాను సంబరాలు చేసుకోవడం ప్రారంభించినట్లు తెలిపాడు. "నిజాయితీగా చెప్పాలంటే నేను అప్పటికే సంబరాలు చేసుకోవడం మొదలెట్టా. బంతి రోహిత్ వద్దకు వెళ్లినప్పుడు కచ్చితంగా క్యాచ్‌గా మారిపోతుందని భావించా. అయితే, కెప్టెన్ క్యాచ్‌ను వదిలేసినట్లు తర్వాత గుర్తించా. ఇంకేం చేస్తాం. అయితే, క్రికెట్‌లో ఇలాంటివన్నీ సహజమే. అందుకే, నేను పెద్దగా ప్రతిస్పందించలేదు. వెంటనే వెనక్కి వెళ్లిపోయి బంతిని వేసేందుకు సిద్ధమయ్యా. అసలు తొలి వికెట్ నాకు రావడమే నమ్మలేకపోయా. తంజిద్ ఔటైనట్లు తొలుత నేను భావించలేదు. కానీ, వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ మాత్రం నమ్మకంగా ఉన్నాడు. అతడే ఎక్కువగా అప్పీలు చేశాడు. ఆ తర్వాత అద్భుత బంతితో రెండో వికెట్ దక్కింది. హ్యాట్రిక్ కోసం ప్రయత్నించా. కొత్త బ్యాటర్ బ్యాట్‌ను బంతి తాకుతూ స్లిప్‌లోకి వెళ్లింది. హ్యాట్రిక్ కొట్టేశానని భావించా. సెలబ్రేషన్స్ స్టార్ట్ చేస్తూ అప్పుడు రోహిత్ వైపు చూశా" అని అక్షర్ పటేల్ వివరించాడు. ఈ మ్యాచ్‌లో అక్షర్ పటేల్ 9 ఓవర్లలో 43 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు.

## 11వేల క్లబ్‌లోకి రోహిత్



వన్డేల్లో భారత సారథి రోహిత్ శర్మ 11వేల క్లబ్‌లోకి చేరాడు. బంగ్లాదేశ్‌పై 41 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. అయితే, 12 పరుగులు చేసినప్పుడే భారత్ తరఫున వన్డేల్లో 11వేలకుపైగా రన్స్ చేసిన నాలుగో బ్యాటర్‌గా నిలిచాడు. ఇప్పటి వరకు 261 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనతను సాధించాడు. అతడి కంటే ముందు విరాట్ కోహ్లి (222) మాత్రమే ఉన్నాడు. సచిన్ (276), గంగూలీ (288) కంటే రోహిత్ ముందున్నాడు.

# ఇదేం క్రికెట్ పాక్..

## భారత్‌తో ఇలా ఆడితే కష్టమే : అక్తర్




ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్ పూర్తిగా నిరాశపర్చిందని ఆ దేశ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ మండిపడ్డాడు. ప్రపంచమంతా ఒకలాంటి క్రికెట్ ఆడుతుంటే.. పాక్ పూర్తిగా విభిన్నమైన ఆటతీరును ప్రదర్శించిందని ఎద్దేవా చేశాడు. అసలు జట్టు ఎంపికే ఘోరంగా ఉందని అభిప్రాయపడ్డాడు. ఒక్క ఇంపాక్ట్ ప్లేయర్ కూడా లేడని విమర్శించాడు. "మీరంతా మ్యాచ్‌ను చూశారుగా.. నాలానే నిరాశ చెందుంటారు. మిగిలిన ప్రపంచంతో పోలిస్తే.. పాక్ పూర్తిగా భిన్నమైన క్రికెట్‌ను ఆడింది. జట్టులో ఒక్క ఇంపాక్ట్ ప్లేయర్ కూడా దీనిలో లేరు. స్ట్రైక్ రేట్ చాలా నిదానంగా ఉంది. బంతికో పరుగుకూడా చేయలేకపోయారు. అంతేకాదు.. చాలా ఉదారంగా పరుగులు ఇచ్చాం. మిగిలిన జట్లలో ఆరు లేదా ఏడుగురు బౌలర్లుంటే.. పాక్‌లో మాత్రం నలుగురే ఉన్నారు. ఈ ఆరంభం నిరాశపర్చింది" అని అక్తర్ పేర్కొన్నాడు.

### ఇలా అయితే భారత్‌తో కష్టమే..

"పాకిస్థాన్ ఇప్పుడు భారత్ ఎదుట చావో రేవో అన్న పరిస్థితిలోకి జారుకొంది. ఆ జట్టు చాలా బలంగా.. దుర్భేద్యంగా ఉంది. పాక్‌కు నేను బెస్టాఫ్ లక్ చెబుతున్నాను. భారత్ దూకుడుగా ఆడి ఈ మ్యాచ్‌ను గెలిచేందుకు యత్నిస్తుంది. మీరు కూడా దూకుడుగా ఆడటం మినహా మరో ఆప్షన్ లేదు. ఇప్పటిలాగా మాత్రం కాదు. పరిస్థితి చాలా కష్టంగా కనిపిస్తోంది" అని అక్తర్ వ్యాఖ్యానించాడు.

### పాక్‌కు కోలుకోలేని దెబ్బ..

పాక్ స్టార్ ఓపెనర్ ఫకర్ జమాన్ గాయం కారణంగా ఏకంగా టోర్నీ నుంచే బయటకు వెళ్లిపోయాడు. అతడి స్థానంలో ఇమామ్ ఉల్ హక్‌ను జట్టులోకి తీసుకొన్నారు. నిన్న మ్యాచ్‌లో రెండో బంతికి విల్ యంగ్ ఆడిన కవర్ డ్రైవ్‌ను అడ్డుకొనే క్రమంలో అతడు గాయపడ్డాడు. ఆ తర్వాత దాదాపు రెండు గంటలపాటు అతడు మైదానంలోకి రాలేదు. జట్టు డాక్టర్, ఫిజియో అతడి వెంటే ఉన్నారు.

ఓపెనింగ్‌కు బదులు నాలుగో స్థానంలో బ్యాటింగ్ వచ్చినా.. ఇబ్బందిపడుతూ ఆడి 41 బంతుల్లో 24 పరుగులు చేశాడు. వికెట్ల మధ్య పరుగులు తీయడానికి కూడా అవస్థపడ్డాడు. 2017 ఛాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా ఓవల్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్‌పై అతడు 114 పరుగులు సాధించాడు. దీంతో పాక్ విజయం సాధించింది.

# 'బాస్ మజాక్ చేస్తుండు'..

## కివీస్ టైటిల్ కొట్టేస్తుందన్న టేలర్ వ్యాఖ్యలపై ధావన్



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్‌పై న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన పాక్‌కు షాక్ ఇస్తూ కివీస్ అన్ని విభాగాల్లో ఆధిపత్యం ప్రదర్శించింది. ఈ క్రమంలో తమ జట్టు ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలుస్తుంది కదా? అనే కివీస్ మాజీ ఆటగాడు రాస్ టేలర్ ఆశలకు భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ బ్రేకులేశాడు. తన దృష్టిలో న్యూజిలాండ్ ఇప్పటికీ ఫేవరెట్ కాదని ధావన్ పేర్కొన్నాడు. ఈసారి గెలుస్తుందంటూ టేలర్ అన్న మాటలకు గబ్బర్ ఠక్కున నవ్వేశాడు. ఆ వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. 'బాస్ ఏదో తమాషా చేస్తున్నాడు' అంటూ క్యాప్షన్ ఇవ్వడం గమనార్హం. ఇప్పుడీ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. గ్రూప్ స్టేజ్‌లో కివీస్ ఇంకా భారత్, బంగ్లాదేశ్‌తో తలపడాల్సి ఉంది. ఇందులో ఒక్క మ్యాచ్ గెలిచినా సెమీస్‌కు దూసుకెళ్లడం న్యూజిలాండ్‌కు తేలికవుతుంది. ప్రస్తుతం జట్లలో కివీస్ కూడా చాలా బలంగానే ఉంది. దృఢమైన బ్యాటింగ్ ఆర్డర్ ఆ జట్టుకు కలిసొచ్చే అంశమవుతుందని క్రికెట్ పండితులు అంచనా వేస్తున్నారు. పాకిస్థాన్‌లోని పరిస్థితులపై కివీస్ ప్లేయర్లకు పూర్తి అవగాహన ఉండటమూ దీని కారణంగా విశ్లేషించారు. అయితే, ధావన్ మాత్రం విభిన్నంగా స్పందించడం గమనార్హం.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



## ఎన్టీఆర్ - నీల్ ప్రాజెక్ట్.. సమరం మొదలైంది




ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో ఓ పాన్ ఇండియా చిత్రం రూపొందనున్న విషయం తెలిసిందే. గతేడాదిలో ఈ సినిమా పూజా కార్యక్రమం జరిగినప్పటికీ చిత్రీకరణ మాత్రం జరగలేదు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ సినిమా రెగ్యులర్ షూట్ మొదలైనట్లు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. "భారతీయ సినిమా చరిత్రలో ఒక మార్క్‌ని క్రియేట్ చేసేలా ఈ మట్టి ఎట్టకేలకు తన పాలనను స్వాగతించింది. ఎన్టీఆర్ – నీల్ సినిమా అధికారికంగా మొదలైంది. ప్రేక్షకులను అలరించేందుకు సరికొత్త యాక్షన్, వినోదం సిద్ధమవుతోంది" అని టీమ్ పేర్కొంది. చిత్రీకరణకు సంబంధించిన ఫొటోని సైతం పంచుకుంది. ఇందులో నీల్ యాక్షన్ సన్నివేశాన్ని డైరెక్ట్ చేస్తూ కనిపించారు. ఎన్టీఆర్ ఇంకా ఈ చిత్రీకరణలో భాగం కాలేదని సమాచారం. త్వరలోనే ఆయన సెట్‌లోకి అడుగుపెడతారని టాక్. ఎన్టీఆర్ 31వ ప్రాజెక్ట్‌గా ఇది సిద్ధమవుతోంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. పీరియాడిక్ మాస్ యాక్షన్ డ్రామాగా ఇది రానుంది. ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. మలయాళ యువ హీరో టొవినో థామస్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

## ఆ స్టార్‌కపుల్ విడాకులు.. నన్ను తిడుతూ మెసేజ్‌లు

దివ్యభారతి



'కింగ్‌స్టన్'తో ప్రేక్షకులకు వినోదాన్ని పంచేందుకు సిద్ధమయ్యా రు నటుడు జీవీ ప్రకాశ్, నటి దివ్య భారతి. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో వీరిద్దరూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ముఖ్యంగా జీవీ ప్రకాశ్ విడాకులను ఉద్దేశించి దివ్యభారతి కీలక విషయాలు వెల్లడించారు. జీవీ ప్రకాశ్ – సైంధవి దంపతులు విడాకులు ప్రకటించిన సమయంలో తనని ఎంతో విమర్శించారని అన్నారు. వారు విడిపోవడానికి కారణం తానేనని జోరుగా ప్రచారం సాగిందని తెలిపారు. "జీవీ, నేను గతంలో 'బ్యాచిలర్' కోసం కలిసి వర్క్ చేశాం. ఆ సినిమాలో మా జంట కెమిస్ట్రీకి ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది. ఆ సినిమా చూసి మేమిద్దరం రిలేషన్‌లో ఉన్నామని ఎంతోమంది తప్పుగా అనుకున్నారు. ఈ క్రమంలోనే గతేడాది జీవీ ప్రకాశ్ – సైంధవి విడాకులు ప్రకటించిన సమయంలో ఎంతోమంది నాకు సందేశాలు పంపారు. వారు విడిపోవడానికి కారణం నేనేనన్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. విడాకుల తర్వాత వారిద్దరూ కలిసి ఒక కాన్సర్ట్ నిర్వహించారు. ఆ విషయం తెలిసి నేను ఎంతో సంతోషించా. ఇకపై నాకు ఇలాంటి సందేశాలు రావనుకున్నా. కానీ పరిస్థితి తారుమారైంది. నాపై విమర్శలు మరింత పెరిగాయి. నన్ను తిడుతూ మెసేజ్‌లు పెట్టేవారిలో ఎక్కువమంది మహిళలే ఉండేవారు. ఆ సందేశాలను జీవీకి పంపేదాన్ని. 'ఇలాంటి సందేశాల గురించి ఆలోచించడం మానేసి కెరీర్‌పై దృష్టి పెట్టు' అని ఆయన రిప్లై ఇచ్చేవారు" అని దివ్య భారతి తెలిపారు. ఇదే విషయంపై జీవీ ప్రకాశ్ సైతం మాట్లాడారు. "దివ్యతో నేను పలు ప్రాజెక్ట్‌ల కోసం కలిసి వర్క్ చేశాను. మా మధ్య మంచి స్నేహబంధం ఉంది. అంతకుమించి మరే సంబంధం లేదు. కెరీర్ విషయంలో సైంధవి, నేను ఎంతో క్రమశిక్షణతో ఉంటాం. విడాకులు ప్రకటించిన తర్వాత కూడా మేమిద్దరం కలిసి కాన్సర్ట్ ఇవ్వాలని నిర్ణయించుకొని అందుకోసం వర్క్ చేశాం. ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికే నేను ఇక్కడికి వచ్చాను. నా వర్క్‌తో వాళ్లకు వినోదాన్ని అందిస్తూనే ఉంటా" అని తెలిపారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ మేనల్లుడిగా కెరీర్ ఆరంభించారు జీవీ ప్రకాశ్. తమిళంలో 'యుగానికి ఒక్కడు', 'రాజా రాణి', 'అసురన్', 'సూరరై పోట్రు'(ఆకాశమే నీ హద్దు) లాంటి సూపర్ హిట్ సినిమాలకు పాటలు అందించిన జీవీ ప్రకాశ్.. తెలుగులో 'ఉల్లాసంగా.. ఉత్సాహంగా', 'డార్లింగ్', 'ఎందుకంటే ప్రేమంటా', 'లక్కీ భాస్కర్', మట్కా' తదితర చిత్రాలకు సంగీత దర్శకుడిగా పనిచేశారు.

## ఒంటరితనం భయంకరంగా ఉంటుంది

**- సమంత లేటెస్ట్ పోస్ట్ వైరల్**



ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత తనకు సంబంధించిన విశేషాలను అభిమానులతో పంచుకుంటుంటారు. విహారయాత్రల గురించి షేర్ చేస్తుంటారు. తాజాగా ఆమె పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. ప్రస్తుతం ఉన్న సోషల్ మీడియా యుగంలో మూడు రోజులు ఫోన్‌కు దూరంగా ఉన్నట్లు తెలిపారు. ఆ అనుభవాన్ని తన ఇన్‌స్టాలో షేర్ చేశారు. "మూడు రోజులు మౌనంగా ఉన్నాను. ఫోన్ లేదు. ఎవరితో కమ్యూనికేషన్ లేదు. నాతో నేను మాత్రమే ఉన్నాను. మనతో మనం ఒంటరిగా ఉండడం కష్టమైన విషయాల్లో ఒకటి. భయంకరమైనది. కానీ, ఇలా మౌనంగా ఉండడాన్ని నేను ఇష్టపడతాను. మిలియన్‌సార్లు ఇలా ఒంటరిగా గడపమని చెప్పినా ఉంటాను. మీరు కూడా ఇలా ఉండటానికి ప్రయత్నించండి" అంటూ అభిమానులకు సూచనలిచ్చారు. తన జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న సమంత ప్రస్తుతం ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టినట్లు తెలుస్తోంది. ఇక సినిమాల విషయానికొస్తే.. తెరపై మహిళా ప్రాధాన్య కథలతో ప్రేక్షకులను మెప్పిస్తున్న సమంత.. మరోవైపు ఓటీటీ వేదికగా భిన్నమైన కథలతో సత్తా చాటుతున్నారు. ఆమె, వరుణ్ ధావన్ కీలకపాత్రల్లో నటించిన 'సిటడెల్ : హనీ బన్నీ' వెబ్‌సిరీస్‌కు తాజాగా ఐకానిక్ గోల్డ్ అవార్డ్ లభించింది. ఉత్తమ వెబ్‌సిరీస్‌గా అవార్డు గెలుచుకుంది. ప్రస్తుతం 'రక్తబ్రహ్మాండ్'తో బిజీగా ఉన్నారు. ది బ్లడీ కింగ్‌డమ్ అనేది ఉపశీర్షిక. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకుడు. ఇటీవలే దీని షూటింగ్‌లో జాయిన్ అయినట్లు సమంత తెలిపారు. 'మళ్లీ యాక్షన్ మోడ్‌లోకి వచ్చేశా' అంటూ పోస్ట్ పెట్టారు. ఇప్పటి వరకు తెరపైకి రాని కథతో దీన్ని రూపొందిస్తున్నారు. ఆదిత్యరాయ్ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు.

## దాదాపు పూర్తయిన వార్-2 షూటింగ్

### ఆగస్టు 25న ప్రేక్షకుల ముందుకు..

బాలీవుడ్ కథానాయకుడు హృతిక్ రోషన్ , టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వార్ 2'. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ స్పై థ్రిల్లర్ ఇది. ఈ చిత్రానికి రైటర్ గా పని చేస్తున్న అబ్బాస్ ఓ అప్‌డేట్ ఇచ్చారు. "వార్ 2' షూటింగ్ దాదాపు పూర్తయింది. ఆగస్టు 25న విడుదలయ్యే అవకాశం ఉంది. ఆరోజు హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌లను థియేటర్‌లో కలుద్దాం. 'వార్ 2'లో డైలాగులన్నీ నేనే రాశాను. అందరికి నచ్చేలా ఉంటాయి. షారుక్‌ఖాన్, సిద్ధార్థ్ ఆనంద్‌ల కాంబోలో ఓ సినిమా ప్రారంభం కానుంది. 'పఠాన్ 2' కూడా సిద్ధమవుతోంది. ఈ రెండు సినిమాలకు రచయితగా వర్క్ చేస్తున్నాను. " అని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అబ్బాస్ తెలిపారు. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన చిత్రం 'వార్'. ఈ స్పై థ్రిల్లర్ సూపర్‌హిట్ కావడంతోపాటు భారీ వసూళ్లు రాబట్టింది. సినిమాపై అంచనాలు ఉండటంతో దీనికి సీక్వెల్‌గా 'వార్2' తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా నటించనున్నట్లు తెలుస్తోంది. గతంలో సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్, షారుక్‌ఖాన్‌లు ఏజెంట్ పాత్రల్లో నటించి మంచి విజయాన్ని అందుకున్నారు. వీటన్నింటికంటే భిన్నంగా ఎన్టీఆర్ పాత్ర ఉంటుందని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఎన్టీఆర్ ఓ షెడ్యూల్ చేసి వచ్చారు. ఈ సినిమా పూర్తయిన తర్వాత తారక్ ప్రశాంత్ నీల్ చిత్రం షూటింగ్‌లో పాల్గొనున్నారు.




## అలాంటి నేను ఇక్కడి వరకూ వచ్చా



### రీతూ వర్మ

నటనా ప్రాధాన్యమున్న పాత్రలతో అలరిస్తూ.. సినీప్రియులకు దగ్గరైన తెలుగందం రీతూ వర్మ. గతేడాది 'శ్వాగ్'తో ప్రేక్షకుల్ని పలకరించిన ఆమె.. ఇప్పుడు సందీప్ కిషన్‌తో కలిసి 'మజాకా'తో వినోదాలు పంచేందుకు సిద్ధమైంది. వీళ్లిద్దరూ జంటగా నటించిన ఈ చిత్రాన్ని త్రినాథరావు నక్కిన తెరకెక్కించారు. రావు రమేశ్, అన్షు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 26న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే బుధవారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది రీతూ. "రచయిత ప్రసన్న కుమార్ ఈ కథ చెప్పినప్పుడు చాలా వినోదాత్మకంగా అనిపించింది. అది విన్నంత సేపూ నేను నవ్వుతూనే ఉన్నా. అలాగే ఇందులో బలమైన భావోద్వేగాలు నిండి ఉన్నాయి. నా పాత్రకీ కథలో ఎంతో ప్రాధాన్యముంది. అందుకే స్క్రిప్ట్ వినగానే దీన్ని చేయాలని నిర్ణయించుకున్నా. ఇది పూర్తిగా త్రినాథరావు శైలి వినోదాత్మక చిత్రం. ప్రేక్షకుల్ని ఆద్యంతం కడుపుబ్బా నవ్విస్తుంది. నేనిందులో కాలేజీ యువతిగా కనిపిస్తా. చిన్నతనంలో ఎదురైన ఓ చేదు అనుభవం ఆమెను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. మరి అదేంటి? దాని వల్ల సందీప్ కిషన్‌తో సాగే ప్రేమలో ఎలాంటి చిక్కులు ఎదురయ్యాయి? అన్నది ఆసక్తికరం. ఇందులో నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. నేనిప్పటి వరకు ఈ తరహా పాత్ర చేయలేదు. కచ్చితంగా అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది". "ఈ చిత్రంలో నాది.. సందీప్‌ల లవ్‌ట్రాక్‌తో పాటు రావు రమేశ్ – అన్షుల ప్రేమకథకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. అలాగే తండ్రీకొడుకుల అనుబంధం కథకు కీలకంగా నిలుస్తుంది. దీంట్లో ద్వితీయార్ధంలో నాకు.. రావు రమేశ్‌కు మధ్య ఓ సింగిల్ టేక్ సీన్ ఉంది. ఈ మధ్య డబ్బింగ్ పూర్తి చేశాక రమేశ్ నాకు ఫోన్ చేశారు. 'ఆ సీన్ చాలా అద్భుతంగా చేశావమ్మా.. 16ఏళ్ల నా కెరీర్‌లో అలాంటి సీన్ చూడలేద'న్నారు. అది నాకు మర్చిపోలేని జ్ఞాపకం". "నా సినీ ప్రయాణం పట్ల నేను చాలా సంతృప్తిగా ఉన్నా. ఎందుకంటే నేనసలు నటి అవ్వాలనే అనుకోలేదు. అలాంటిది నేనిక్కడికి దాకా వచ్చి.. ఇన్నేళ్లుగా కొనసాగుతున్నా. నటిగా చాలా మంచి సినిమాల్లో భాగమయ్యా. అందులో చిరకాలం గుర్తుంచుకునే పాత్రలు కొన్ని ఉండటం ఆనందాన్నిస్తోంది. నాకు యాక్షన్ ప్రాధాన్యమున్న పాత్రలు చేయాలని ఉంది. కామెడీ చేయడం కూడా నాకు చాలా ఇష్టం. 'మజాకా' ఒప్పుకోవడానికి కారణం ఇదే. అలాగే పూర్తి స్థాయి పీరియాడిక్ సినిమా చేయాలని ఉంది. ప్రస్తుతం నేను తెలుగులో ఓ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌కు ఓకే చెప్పా. అలాగే 'శ్రీకారం' ఫేమ్ కిశోర్ దర్శకత్వంలో ఓ వెబ్‌సిరీస్ చేశా. అది త్వరలో హాట్‌స్టార్‌లో విడుదల కానుంది".

## బన్నీ మరో ఘనత..

### ప్రముఖ హాలీవుడ్ మ్యాగజైన్ కవర్‌పై అల్లు అర్జున్




ప్రముఖ కథానాయకుడు అల్లు అర్జున్ పుష్పతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ సినిమా హాలీవుడ్‌ను సైతం ఆకర్షించారు. ఇప్పుడు ఈ స్టార్ హీరో ఖాతాలో ఇప్పుడు మరో ఘనత చేరింది. ప్రముఖ సినిమా మ్యాగజైన్ 'ది హాలీవుడ్ రిపోర్టర్' ఇప్పుడు 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' పేరుతో భారత్‌లోనూ అడుగుపెట్టేసింది. ఈ మ్యాగజైన్ తొలి సంచిక అల్లు అర్జున్ ఫొటోతో రానుంది. తాజాగా ఈ కవర్ పేజ్ ఫొటో షూట్‌ను నిర్వహించారు. ఆ బీటీఎస్ ప్రోమో వీడియోను తాజాగా షేర్ చేశారు. అందులో అల్లు అర్జున్ పంచుకున్న కొన్ని విషయాలను చూపారు. "ఇండియన్ బాక్సాఫీస్ వద్ద నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాను. నా జీవితంలో లభించిన అతిపెద్ద అవకాశం ఇదే అని భావిస్తున్నా. బలం, ఆత్మవిశ్వాసం అనేవి మనసులో ఉంటాయి. వాటిని ఎవరూ తీసేయలేరు. కొన్ని లక్షణాలు పుట్టుకతో వస్తాయి. ఇది అలాంటిదే. విజయం తర్వాత కూడా వినయంగా ఉండటం చాలా ముఖ్యం. జీవితంలో సక్సెస్ అయిన తర్వాత కూడా ఎలాంటి గర్వం లేని చాలా మందిని నేను చూశా. అది వారి వ్యక్తిత్వం మీద ఆధారపడి ఉంటుంది. ఇకపోతే నేను 100 శాతం సామాన్యుడినే. సినిమా చూస్తున్నప్పుడు కూడా ఇదే భావనతో ఉంటాను. అలాగే విరామ సమయంలో కేవలం విశ్రాంతి మాత్రమే తీసుకుంటాను. ఏమీ చేయకుండా ఉండటమే నాకిష్టం. కనీసం పుస్తకం కూడా చదవను" అని ఆ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ వివరించారు. దీనికి సంబంధించిన పూర్తి ఆర్టికల్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. 'సినిమాకు హద్దులు లేవని నిరూపించిన స్టార్.. అల్లు అర్జున్: ది రూల్" పేరుతో ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియాలో ఈ ఆర్టికల్ రానుంది. ఈ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ ఇప్పటివరకు సాధించిన విజయాలను వివరించనున్నారు.

## 'దృశ్యం3' రెడీ.. ప్రకటించిన మోహన్‌లాల్..

### గతం ఎప్పటికీ నిశ్శబ్దంగా ఉండదు



అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్ సినీ అభిమానులకు శుభవార్త చెప్పారు. 'దృశ్యం3' రాబోతోందని అధికారికంగా ప్రకటించారు. జీతూ జోసెఫ్ దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ థ్రిల్లర్ 'దృశ్యం'. 2013లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. అంతేకాదు, ఇతర భాషల్లోనూ రీమేక్ అయి, అన్ని చోట్లా అద్భుత స్పందన సొంతం చేసుకుంది. ఆ చిత్రానికి కొనసాగింపుగా 'దృశ్యం2' వచ్చింది. అయితే, కరోనా కారణంగా ఓటీటీలో విడుదలైన ఆ మూవీకి భాషలతో సంబంధం లేకుండా ప్రేక్షకులు ఆదరించారు. మోహన్‌లాల్ నటన, జీతూ జోసెఫ్ టేకింగ్, ట్విస్టింగ్‌కు అందరూ ఫిదా అయ్యారు. ఆ కథను కొనసాగిస్తూ మూడో భాగం ఉంటుందని దర్శకుడు జీతూ జోసెఫ్ అనేక వేదికలపై ప్రకటించారు. సినిమా పట్టాలెక్కడానికి మూడు నాలుగేళ్లు పడుతుందని అన్నారు. అన్నట్లుగానే ఇప్పుడు 'దృశ్యం3' పూర్తి స్క్రిప్ట్ సిద్ధమైందని సమాచారం. దీంతో మోహన్‌లాల్ ఈ విషయాన్ని తెలియజేస్తూ 'గతం ఎప్పటికీ నిశ్శబ్దంగా ఉండదు.. 'దృశ్యం3' రాబోతోంది' అని పేర్కొన్నారు. దర్శకుడు జీతూ జోసెఫ్, నిర్మాత ఆంటోని పెరుంబవూర్‌తో కలిసి దిగిన ఫొటోను పంచుకున్నారు. ఇదీ 'దృశ్యం' సినిమాల కథ..: పోలీస్ ఆఫీసర్ కుమారుడు వరుణ్‌ను జార్జ్‌కుట్టి కుటుంబం హత్య చేయడం, ఆ కేసులో చిక్కుకోకుండా తన కుటుంబాన్ని కాపాడుకునే కథతో 'దృశ్యం' వచ్చింది. అయితే, ఎప్పటికైనా వరుణ్ హత్య కేసు తన కుటుంబాన్ని వెంటాడుతుందన్న భయం మాత్రం జార్జ్‌లో ఉంటుంది. అనుకున్నట్లే కేసు రీఓపెన్ అవుతుంది. అయితే, తన తెలివితేటలతో జార్జ్ మళ్లీ కుటుంబాన్ని కాపాడుకుంటాడు. అదే 'దశ్యం2'. ఈ సినిమా క్లైమాక్స్‌లో వరుణ్ కుటుంబానికి జార్జ్‌కుట్టి ఓ లేఖ పంపుతాడు 'మీరు అడిగినది మీకు ఇస్తున్నా. మళ్లీ మిమ్మల్ని బాధ పెట్టినందుకు క్షమించండి. కనీసం ఇప్పుడైనా మమ్మల్ని ఒంటరిగా వదిలేయండి' అంటాడు. 'ఇది మూసేసిన కేసులాంటిది. కానీ, ఎప్పటికీ ముగియదు. నిజానికి మనం అతనిపై నిఘా పెట్టలేదు. అతనే వెయ్యి కళ్లతో మనల్ని గమనిస్తున్నాడు. నేను కచ్చితంగా చెప్పగలను. ఏ క్షణమైనా మనం తిరిగొస్తే, ఎలా ఎదుర్కోవాలా? అని ఈ క్షణం నుంచే సిద్ధమవుతూ ఉంటాడు. ఒకరకంగా చూస్తే, అతనికి అంతకన్నా పెద్ద శిక్ష ఏముంటుంది' అని ఓ వాయిస్ ఓవర్ వినిపిస్తుంది. వరుణ్ హత్య కేసు నుంచి ఈసారి జార్జ్‌కుట్టి బయటపడిందన్నదే 'దృశ్యం3'. మరి ఇక్కడితో ఈ కేసు ముగిస్తారా? కొనసాగుతుందా? అన్నది ఆసక్తికరం

ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
www.udyamakeratam.com
శుక్రవారం
21 ఫిబ్రవరి 2025




## లోక్ అదాలత్‌తో
# అదనపు లాభాలు

### జిల్లా న్యాయమూర్తి ఎంవి రమేష్

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్ :** లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారంతో కక్షిదారులకు అదనపు లాభాలు కలుగుతాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి ఎంవి రమేష్ అన్నారు. మార్చి 8వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు అడ్వకేట్లతో సీనియర్ సివిల్ జడ్జీ యువరాజ, జూనియర్ సివిల్ జడ్జి అనంతలక్ష్మితో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 8వ తేదీన నిర్వహించే లోక్ అదాలత్ ఈ సంవత్సరంలో మొట్టమొదటి లోక్ అదాలత్ అన్నారు. 5000 కేసుల పరిష్కారం లక్ష్యంగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లోక్ అదాలత్ తో కక్షిదారులకు లాభాలు కలుగుతాయన్నారు. గ్రామాల్లో పంచాయతీలతో పరిష్కరించుకునే సమస్యలకు ఎటువంటి చట్టబద్ధత ఉండదని, గడవుకాలం, బైండింగ్ చేసే అవకాశం ఉండదని లోక్ అదాలత్ తో అవన్నీ కలిగే అవకాశం ఉంటుందన్నారు. క్రిమినల్ కేసులను కూడా కాంపౌండ్ చేయడానికి అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి న్యాయ సహాయం అందించడానికి ప్రత్యేకంగా జిల్లా కోర్టుతోపాటు సీనియర్ సివిల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులలో ఒక్కొక్కరిని అడ్వకేట్లుగా నియమించిందని పేద ప్రజలు దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనికోసం జాతీయ లీగల్ సర్వీస్ అథారిటీ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు కూడా ఫోన్ చేయవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారం దిశగా పోలీసులు అడ్వకేట్లు కృషి చేయడంతో పాటు ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ నెల 24వ తారీఖు నుండి ముందస్తు లోక్ అదాలత్ లో భాగంగా ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మార్చి 8 వ తారీకు వరకు కేసుల పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల అధికారులు అడ్వకేట్లు పాల్గొన్నారు.



# పేరు ప్రముఖం.. ప్లేట్‌లో పురుగుల ఆహారం

- సోషల్ మీడియాలో వైరల్..
- కుళ్లిన, పుచ్చిన, ఎండిన కూరగాయలనే వడ్డేస్తున్నారు!
- కనిపించని ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు!

**ఉద్యమ కెరటం, కాగజ్‌నగర్:** శాఖహార భోజనానికి హోటళ్లకు వెళ్లిన కొందరు.. పురుగుల భోజనం తింటున్నారు. కుళ్లిన, పుచ్చిన, ఎండిన కూరగాయలనే వండేస్తున్నారు. వంట ప్రదేశం ఎంత అపరిశుభ్రంగా ఉంటుందో ఒకసారి చూస్తే, హోటళ్ల భోజనానికి మనం విముఖత తెలుపుతాం.. కాగజ్‌నగర్‌లోని కొంతమంది భోజన హోటల్స్ నిర్వాహకులు. భోజనాలు ఏర్పాటు సందర్భంగా సరైన జాగ్రత్తలు పాటించటం లేదు. భోజనంలో పురుగులు రావటం పరిపాటిగా మారింది. ఈ ఘటన గురువారం కాగజ్ నగర్ లో కాకతీయ పేరు పొందిన హోటల్‌లో జరిగింది. భోజనంలో పురుగులు రావడం కలకలం రేపింది. ఈ విషయాన్ని వినియోగదారుడు యజమానికి తెలుపగా గుట్టుచప్పుడు కాకుండా భోజనం మార్చి ఇచ్చి ఆ యువకుడిని బతిమాలి పంపించాడు. కౌటాల మండలానికి చెందిన ఒక యువకుడు పని నిమిత్తం కాగజ్ నగర్ పట్టణానికి రాగా, కాకతీయ హోటల్ బోజనానికి వెళ్ళాడు. శాకాహారం భోజనం కావాలని చెప్పగా సిబ్బంది వడ్డించారు. యువకుడు బొంచేస్తుండగా గుత్తి వంకాయ కూరలో పురుగులు కనిపించాయి. ఈ విషయాన్ని హోటల్ యజమానిని నిలదీయగా , ఈ విషయాన్ని బయటకు పోకుండా ఆ యువకుడిని బతిమాలుకొని వేరే భోజనం తినిపించి పంపించి వేశారు.

## సోషల్ మీడియాలో వైరల్

ఆహారంలో పురుగులు వచ్చిన విషయం ఆ యువకుడు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. కాగా గతంలోనూ ఇదే హోటల్ తో పాటు పట్టణంలో మరో హోటల్ లో ఆహారంలో పురుగులు వచ్చిన ఘటనలు ఉన్నాయి. పట్టణంలోని పలు హోటళ్లు రెస్టారెంట్లలో అపరిశుభ్రతతో పాటు తినే ఆహారంలో పురుగులు వస్తున్న ఘటనలు చోటు చేసుకున్నాయి.



## కనిపించని ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు!

కాగజ్‌నగర్ పట్టణంలోని పలు హోటల్ లలోని ఆహారంలో గతంలో పురుగులు వచ్చాయి. దీంతో కొంత మంది అవస్థతకు గురి అయిన ఘటనలు కూడా ఉన్నాయి. పట్టణంలోని పలు హోటల్‌లలో కుళ్లిన, పుచ్చిన, ఎండిన కూరగాయలనే వండేస్తున్నారు. వంట ప్రదేశం ఎంత అపరిశుభ్రంగా ఉంటుందో ఒకసారి చూస్తే, హోటళ్ల భోజనానికి విముఖత తెలుపుతున్నారు. కొంత మంది భోజన హోటల్స్ నిర్వహకులు. భోజనాలు ఏర్పాటు సందర్భంగా సరైన జాగ్రత్తలు పాటించటం లేదు. భోజనంలో పురుగులు రావటం పరిపాటిగా మారింది. పురుగుల ఆహారం తినడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది . ఇంత జరుగుతున్న ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు మాత్రం ఎక్కడ కూడా కనబడడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనిఖీలు చేపట్టి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# బ్యాంకర్లు వార్షిక రుణ లక్ష్యాలను సాధించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన రుణ లక్ష్యాలను సాధించే దిశగా బ్యాంకర్లు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, నాబార్డ్ జనరల్ మేనేజర్ లతో కలిసి జిల్లా స్థాయి 3వ త్రైమాసిక సమీక్ష సమావేశానికి హాజరైె బ్యాంకర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు నిర్దేశించిన వార్షిక రుణ ప్రణాళిక ప్రకారం లక్ష్యాలను సాధించే విధంగా రుణాలను అందించాలని తెలిపారు. జిల్లాలో మొత్తం వ్యవసాయ రంగానికి నిర్దేశించిన లక్ష్యం 2 వేల 289 కోట్ల రూపాయలు కాగా ఇప్పటివరకు 1 వేయి 268 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి స్వ నిధి, ప్రధానమంత్రి విశ్వకర్మ, ప్రధానమంత్రి ముద్ర, స్టాండ్ అప్ ఇండియా పథకాల క్రింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులలో అర్హులైన లబ్ధిదారులకు రుణాలను అందించాలని తెలిపారు. జిల్లాలోని 6 వేల 592 స్వయం సహాయక సంఘాలకు 221 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 2 వేల 870 సంఘాలకు 160 కోట్ల రూపాయల రుణాలను అందించడం జరిగిందని మిగతా లక్ష్యాలను త్వరగా పూర్తిచేసేందుకు సెర్ప్ సిబ్బంది సమన్వయంతో బ్యాంకర్లు పని చేయాలని, 100 శాతం బ్యాంకు లింకేజీ సాధించాలని తెలిపారు. ఎస్‌సి. కార్పొరేషన్, ట్రైకార్ ద్వారా అందించవలసిన రుణాలను త్వరగా పూర్తి చేయాలని, పిఎంఈజిపి పథకం క్రింద మంజూరైన లబ్ధిదారులకు రుణాలు అందించేందుకు సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, బ్యాంకర్లు చిన్న పరిశ్రమలు స్థాపించే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ అర్హత గల వారికి రుణ సదుపాయం కల్పించాలని తెలిపారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలలో రికవరీ త్వరగా పూర్తిచేసి తిరిగి రుణాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆర్థిక అక్షరాస్యతపై గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఆర్థిక క్రమశిక్షణ పాటించేలా పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం క్రెడిట్ ప్లాన్ డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్టిక్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, డి. పిఎం, ఎపిఎం, బ్యాంకు మేనేజర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి శ్రీ పథకం పాఠశాలల అభివృద్ధికి చర్యలు

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్ :** జిల్లాలో ప్రధానమంత్రి శ్రీ పథకం కింద ఎంపికైన ఆదర్శ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి ఈ. గమ్మనియల్ తో కలిసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ లతో పాఠశాలలలో చేపట్టే కార్యకలాపాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపికైన పాఠశాలలలో శాశ్వత ప్రాతిపదికన చేపట్టిన మౌలిక వసతులు, త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం, బాలికల మూత్రశాలల నిర్మాణం, ప్రహరీ గోడల నిర్మాణాల పనులను త్వరగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా సిద్ధం చేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులకు పూర్తి స్థాయి సౌకర్యాల నడుమ నాణ్యమైన విద్యా బోధన అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో జిల్లాలో మంజూరైన పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ పై విద్యార్థులకు పాఠశాలలలో కమిటీలు ఏర్పాటు చేయాలని, తరగతులు మెటీరియల్స్ కొనుగోలు చేయాలని, పాటలు, నృత్యం, క్రీడ పోటీలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాలలలో సి. సి. కెమెరాలు ఏర్పాటు, భద్రత, రక్షణ పై చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సంక్షేమపై ఫ్లెక్సీలు, గోడ వ్రాతలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో రాజ్యాంగంపై అవగాహన, గ్రీవెన్స్ బాక్సులు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు వ్యక్తిగత రక్షణకై 3 నెలల పాటు కరాటే శిక్షణ అందించాలని, పర్యావరణ అవగాహన కొరకు విద్యార్థులను సమీప అటవీ, గార్డెన్ లకు తీసుకువెళ్లాలని, పర్యావరణాన్ని రక్షించేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలపై వివరించాలని, సైన్స్ ల్యాబ్ తీసుకువెళ్లాలని తెలిపారు. గ్రీన్ పథకంలో భాగంగా పాఠశాలలో మొక్కలు నాటడం, సంరక్షించడం పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు ఆబిద్ అలీ, మధుకర్, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రణాళిక రూపొందించాలి





**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** వేసవి కాలం సమీపిస్తున్నందున జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్ లత కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులతో వేసవిలో త్రాగునీటి ప్రణాళిక, ఉపాధి హామీ పనుల ప్రారంభం, ఇందిరమ్మ ఇండ్లు పైలట్ గ్రామాలలో పనుల ప్రారంభం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్నందున జిల్లాలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి పంచాయతీలో మిషన్‌భగీరథ నీరు అందించాలని, పథకంలో ఏమైనా మరమ్మత్తులు, పైప్ లైన్ల లీకేజీలు, మోటార్ల మరమ్మత్తులను గుర్తించి వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏజెన్సీ మండలాలైన తిర్యాణి, లింగాపూర్, జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు) మండలాలలోని ఆవాస ప్రాంతాలకు తాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయంగా చేతిపంపుల చేపట్టాలని తెలిపారు. త్రాగునీటి వనరులను గుర్తించాలని, అవసరం ఉన్న ప్రాంతాలలో గ్రామ పంచాయితీ ట్రాక్టర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో పని చేసి గత అనుభవాల దృష్ట్యా వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. వ్యవసాయ పనులు ముగిసినందున కూలీలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని, ప్రతి గ్రామపంచాయతీ నుండి 100 రోజులకు తక్కువ కాకుండా పని కల్పించాలని, ఆ దిశగా ఉపాధి హామీ సిబ్బందికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు పైలట్ గ్రామాలలో ఎంపికైన లబ్ధిదారులకు ఇండ్లు, ప్రతి మండల కేంద్రంలో ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది, గృహ నిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.